thechurakalu@gmail.com
www.churakalu.com
editor@churakalu.com

RNI. No. TELTEL/2006/16536
Postal Regd. No. H/KAR/90/06-08

# చురకలు

Published From Karimnagar, Hyderabad, Adilabad, Warangal


| సంపుటి : 21 | సంచిక : 18 | కరీంనగర్ | శుక్రవారం | 3 ఏప్రిల్, 2026 | ఎడిటర్ : మొహ్మద్ ఇమ్రాన్| పేజీలు 12 + 8 జిల్లా అనుబంధం | వెల : 1.00 |

అసమాన యోధుడు
## జనరల్ మానెక్‌షా



ఏప్రిల్ 3...భారతీయ సైన్య మొదటి ఫీల్డ్ మార్షల్ మానెక్‌షా జయంతి

6



అమెరికా తలవంచే వరకు
## యుద్ధం ఆగదు

ఇరాన్ సైన్యం తీవ్ర హెచ్చరిక! మా సామర్థ్యం దెబ్బతినలేదు..


భారత మిత్రులు సురక్షితమే: ఇరాన్ భరోసా

4

హర్ముజ్ జలసంధి పునరుద్ధరణకు
## 40 దేశాల కసరత్తు

- భారత్‌కు ఆహ్వానం!
- బ్రిటన్ నేతృత్వంలో కీలక సమావేశం..
- వర్చువల్‌గా పాల్గొననున్న విదేశాంగ కార్యదర్శి
- చమురు రవాణాకు ఆటంకం కలగకుండా అంతర్జాతీయ ప్రయత్నాలు

4






కగార్ తూటాకు చిక్కని
## ‘గణపతి’

- డెడ్‌లైన్ దాటినా జాడ లేని దళపతి
- ఆయన్ని చూడాలని దేశమే ఎదిరి చూస్తుంది
- మావో సిద్ధాంత కర్త గా రికార్డ్



కట్టా నరేంద్రాచారి,సీనియర్ జర్నలిస్ట్

కేంద్ర బిజెపి సర్కార్ తలపెట్టిన కగార్ ఆపరేష న్ ద్వారా మావోయిస్టు పార్టీ ని దాదాపు తుద ముట్టిం చినప్పటికీ ఆ పార్టీ సిద్ధాంతకర్త గణపతిని కేంద్ర ప్రభుత్వం బంధించలేకపోయింది. ఖగర్ ఆపరేషన్ కోసం స్వయంగా మిలిటరీని దించి నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అనుకున్న లక్ష్యాన్ని మార్చి 31 నాటికి చేరుకోలేకపోయింది.మిల్ట్రానీ ని ప్రయోగించడం ద్వారా భారత దేశవ్యాప్తంగా వచ్చిన విమర్శలను కేంద్ర హోమ్ మంత్రి అమిత్షా పట్టించుకోలేదు .వయోభారం వృద్ధాప్యంలో ఉన్న అమావోయిస్టు పార్టీ సిద్ధాంతకర్త గణపతి ఆ పార్టీ పోలిటి బ్యూరో సమావేశానికి గత సంవత్సరం ఆగస్టు 10న హాజరయ్యారని ఆ తర్వాత ఆయన పార్టీ లింకు నుంచి వెళ్లిపోయారంటూ సీనియర్ మావోయిస్టులు చెబుతున్నారు ..ఆగస్టు 10 తర్వాత ఆయన ఇండియాలో ఉన్నారా? ఆ తర్వాత లేదా విదేశాలకు వెళ్లిపోయారా? అనేది అస్పష్టం .మావోయిస్టు పార్టీకి ఇండియాతో పాటు నేపాల్ లో కూడా అభిమానులు ఉన్నారు .నేపాల్ వెళ్లడానికి కావలసిన ఏర్పాట్లు బీహార్ జార్ఖండ్ పార్టీ నాయకత్వం సమకూర్చే అవకాశం ఉన్నది.బీహార్ నుండి ప్రయాగ్ మాంజా ఎన్కౌంటర్ లో

మిగతా 5 లో

అసెంబ్లీలో ప్రతిపక్ష నేతలు టెర్రరిస్టుల్లా ప్రవర్తించారని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వరుస ఎన్నికల్లో ఓడిపోయినా వారికి ఇంకా జ్ఞానోదయం కాలేదని విమర్శించారు. గత ప్రభుత్వం అరాచకాలకు పాల్పడితే, ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తోందని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలోని మిఠాయిపల్లిలో గురువారం జరిగిన గ్రామసభలో ‘ఇంటిగ్రేటెడ్ భూభారతి‘ పోర్టల్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.



# టెర్రరిస్టుల్లా ప్రతిపక్షాల తీరు

ఎన్నికల్లో ఓడినా వాళ్లకు జ్ఞానోదయం కాలేదు



### విపక్షాలపై మంత్రి పొంగులేటి తీవ్ర ధ్వజం

45 రోజుల తర్వాత జిల్లాకో మండలంలో ‘భూభారతి‘

ప్రతి సర్వే నంబర్‌కూ ఆధార్ తరహాలో ‘భూధార్‘

**హైదరాబాద్, ఏప్రిల్ 2 :** ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ భూభారతి పోర్టల్‌ను రూపొందించామని మంత్రి తెలిపారు. ఆమనగల్‌తో పాటు ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, నారాయణపేట జిల్లా కొస్గి మండలాల్లో ప్రయోగాత్మకంగా దీనిని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. 45 రోజుల పాటు ఈ విధానాన్ని పరిశీలించి, అవసరమైన మార్పులతో ప్రతి జిల్లాలో ఒక మండలంలో ఈ సేవలు ప్రారంభిస్తామన్నారు. పేదలు ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేకుండా తమ చేతిలోని స్మార్ట్ ఫోన్ ద్వారానే ఈ సేవలు పొందవచ్చని వివరించారు. ప్రతి భూమికి ఆధార్ తరహాలో ‘భూధార్‘ నంబర్ కేటాయిస్తామని ప్రకటించారు.

మిగతా 3 లో

ఫ్యూచర్ సిటీకి
## సీఎం రేవంత్

- స్కిల్స్ యూనివర్సిటీ, ఎఫ్‌సీడీసీ పనుల పరిశీలన
- వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

2





మేం పాలకులం కాదు..
## సేవకులం

99 రోజుల ప్రగతి ప్రణాళిక ఒక దీక్ష

ప్రతి గడపకు పథకాలు చేరడమే లక్ష్యం

సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

3

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్రమంతటా గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు తన సందేశాన్ని అందించారు. అధికారులు గ్రామ సభల్లో ఈ లేఖను చదివి వినిపించారు. తమ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాల మూడు నెలలు పూర్తయిందని సీఎం గుర్తు చేశారు. గత పాలకుల తప్పులను సరిదిద్దుతూ, ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ సంక్షేమం కోసం పని చేస్తున్నామని తెలిపారు. తాము పాలకులం కాదని, ప్రజల ఆకాంక్షలే పరమావధిగా పనిచేసే సేవకులం అని ఆయన స్పష్టం చేశారు. వరుస ఎన్నికల విజయాలు తమ బాధ్యతను మరింత పెంచాయని పేర్కొన్నారు.

## చికెన్ బంద్ సక్సెస్..



- దిగివచ్చిన పౌల్ట్రీలు
- వరంగల్ జిల్లాలో సమ్మె విరమించిన వ్యాపారులు
- 185 నుంచి రూ.125కు తగ్గిన బర్డ్ ధర
- హైదరాబాద్‌లో కొనసాగుతున్న మార్జిన్ వివాదం
- కిలోకు రూ.40 ఇస్తున్నామన్న కోఆర్డినేషన్ కమిటీ

3

# నెలాఖరుకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

**పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి**

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం**



**రంగారెడ్డి, ఏప్రిల్ 2:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతకు సంబంధించి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కీలక ప్రకటన చేశారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం మిఠాయిపల్లి పర్యటనలో ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభిస్తామని వెల్లడించారు. ఇప్పటికే మొదటి విడతలో భాగంగా నియోజకవర్గానికి మూడు వేల ఐదు వందల ఇళ్ల చొప్పున కేటాయించామని, వాటి నిర్మాణాలు వేగంగా పూర్తి కావస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందే వరకు ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని ఆయన హామీ ఇచ్చారు.

### దళారుల ప్రమేయం లేకుండా ఎంపిక

ఎక్కడా దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకే మేలు చేకూర్చడమే ప్రజా ప్రభుత్వం ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. ఏప్రిల్ నెలాఖరులోగా రెండో విడతకు సంబంధించిన మార్గదర్శకాలు, ఎంపిక జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. తమ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాకుండా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించామని, దీనివల్ల భూ రికార్డుల్లో పారదర్శకత పెరుగుతుందని ఆయన వివరించారు. భూమికి సంబంధించిన అన్ని హక్కులను భద్రపరిచేలా ఈ పోర్టల్ పనిచేస్తుందని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు.

# హనుమంతుని శక్తి.. యువతకు ఆదర్శం

**జ్ఞానం, వాక్చాతుర్యం, భక్తికి నిలువుటద్దం ఆంజనేయుడు**

**రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని బీఆర్ఎస్ అధినేత క్రేసీఆర్**



**హైదరాబాద్, ఏప్రిల్ 2:** రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సీతారామచంద్రమూర్తి పరమ భక్తుడైన హనుమంతుడు బలం, జ్ఞానం, వాక్చాతుర్యం కలగలిసిన అరుదైన వ్యక్తిత్వమని ఆయన కొనియాడారు. హిందూ పురాణాలు ఆంజనేయుడిని గొప్ప జ్ఞానిగా కీర్తిస్తాయని పేర్కొన్నారు. సంత్ తులసీదాస్ తన రామచరిత మానస్‌లో చెప్పినట్లు అంజనీ పుత్రుడు 'జ్ఞానినాం అగ్రగణ్యం' అని కేసీఆర్ గుర్తు చేశారు. అంటే జ్ఞానులందరిలోనూ అత్యున్నతుడు అని అర్థమన్నారు. వాల్మీకి రామాయణంలో శ్రీరాముడు హనుమంతుడిని ఉద్దేశించి 'న వాక్యదోషం నచ అపశబ్దం' అని పేర్కొన్నారని తెలిపారు. ఎటువంటి దోషాలు లేని భాషతో, వ్యాకరణంపై పట్టుతో, వాక్ శుద్ధితో ప్రసంగించే అద్భుతమైన వక్త హనుమంతుడని ఆయన ప్రశంసించారు. ధర్మరక్షణ కోసం తాను నమ్మిన శ్రీరాముడికి తన శక్తినంతా ధారపోసిన బలశాలి ఆంజనేయ స్వామి అని కేసీఆర్ కొనియాడారు. ఎటువంటి ప్రతిఫలాపేక్ష లేకుండా ప్రజా సంక్షేమం కోసం నాయకత్వాన్ని తన భుజాలపై మోసిన ఆయన.. వినయానికి, విజయానికి మార్గదర్శి అని తెలిపారు. జ్ఞానం, భక్తి, మృదుస్వభావం కలగలిసిన సంపూర్ణ వ్యక్తిత్వం ఒక్క హనుమంతుడికే సాధ్యమన్నారు. హనుమంతుడి ఆచరణ ఎల్లకాలం ఆదర్శనీయమని, నేటి యువతరం ఆయన నుంచి ఎంతో నేర్చుకోవాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. ఆదర్శవంతమైన ఆలోచనలతో, దూరదృష్టితో తమ జీవితాలను తీర్చిదిద్దుకునే శక్తిని స్వామి రాష్ట్ర ప్రజలకు అందించాలని ఆకాంక్షించారు. తెలంగాణలో ప్రగతి తిరిగి పుంజుకోవాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన ప్రార్థించారు.

# దోమతెర కప్పుకుని ఎమ్మెల్యే వినూత్న నిరసన

**అసెంబ్లీ వద్ద ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హల్‌చల్**



**హైదరాబాద్, ఏప్రిల్ 2:** హైదరాబాద్ నగరంలో పెరిగిపోయిన దోమల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వినూత్నంగా నిరసన తెలిపారు. ఒంటిపై దోమతెర కప్పుకుని, చేతిలో ఫాగింగ్ యంత్రంతో నేరుగా అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే తీరును గమనించిన మార్షల్స్ ఆయనను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఆయన ధరించిన దోమతెరను తొలగించేందుకు ప్రయత్నించడంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొంది. అసెంబ్లీ సమావేశాలు లేని సమయంలో తనను అడ్డుకోవడంపై సుధీర్ రెడ్డి మార్షల్స్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త నిబంధనలు ఎప్పుడు వచ్చాయని ప్రశ్నించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నగరంలో దోమల తీవ్రత భరించలేక ప్రజలు హైదరాబాద్ వదిలి పారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దోమల వల్ల నగరం బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని విమర్శించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల నివారణకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఫాగింగ్ పనులను ముమ్మరం చేయాలని, మురికినీటి కాలువల శుభ్రతపై దృష్టి పెట్టాలని కోరారు. ఎమ్మెల్యే చేసిన ఈ వినూత్న నిరసన అసెంబ్లీ పరిసరాల్లో అందరి దృష్టిని ఆకర్షించింది.

# చేనేత కార్మికుల పొట్ట కొడుతున్న ప్రభుత్వం

- యూనిఫాం ఆర్డర్ల రద్దుపై కవిత తీవ్ర ఆగ్రహం
- అయిన వారి కోసమే నేతన్నలకు అన్యాయం
- టెస్కోను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోంది

**హైదరాబాద్, ఏప్రిల్ 2:**

కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చేనేతలకు ఇచ్చిన విద్యార్థుల యూనిఫాంల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేయడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు కావాల్సిన వారికి మేలు చేసేందుకే వేలాది మంది కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఏటా సుమారు 105 కోట్ల రూపాయల విలువైన యూనిఫాంల ఆర్డర్ ఇచ్చేవారని.. ఇప్పుడు దాన్ని రద్దు చేయడంతో నేతన్నల ఉపాధి సంక్షోభంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### రోడ్డున పడనున్న వేలాది కుటుంబాలు

ప్రభుత్వ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం పడుతుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత పేర్కొన్నారు. సంక్షేమ శాఖలకు సంబంధించిన దుప్పట్లు, దుస్తుల విషయంలోనూ 200 కోట్ల రూపాయల ఆర్డర్లను స్థానిక చేనేతలకు ఇవ్వలేదని ఆరోపించారు. టెస్కో (టూజా) సంస్థను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు రేవంత్ సర్కార్ కుట్ర చేస్తోందని మండిపడ్డారు.

### ఉద్యమిస్తామని హెచ్చరిక

రాష్ట్రంలోని చేనేత రంగాన్ని సంక్షోభంలోకి నెట్టేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని కవిత ధ్వజమెత్తారు. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చేనేత కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. నేతన్నల ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేశారు.



# 'ఫ్యూచర్ సిటీ'కి సీఎం రేవంత్

- స్కిల్స్ యూనివర్సిటీ, ఎఫ్ సీ డీ ఏ కార్యాలయ పనుల పరిశీలన
- వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 2:**

కేరళలో ఎన్నికల ప్రచారాన్ని ముగించుకుని తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. వెంటనే ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుపై దృష్టి సారించారు. గురువారం అధికారుల బృందంతో కలిసి ఆయన ఫ్యూచర్ సిటీ ప్రాంతాన్ని సందర్శించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షించారు.

### స్కిల్స్ యూనివర్సిటీ పనుల తనిఖీ

ఫ్యూచర్ సిటీలో నిర్మిస్తున్న ఎఫ్ సీ డీ ఏ కార్యాలయం, స్కిల్స్ యూనివర్సిటీ పనులను ముఖ్యమంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణ పనులు జరుగుతున్న తీరుపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. కే. రామకృష్ణారావు సహా పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. పనుల పురోగతిని సీఎంకు వివరించిన అధికారులు.. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా నిర్మాణాలను పూర్తి చేస్తామని తెలిపారు. కేరళ పర్యటన ముగిసిన వెంటనే సీఎం ఈ ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది.



# కాంగ్రెస్ మోసాలను సోషల్ మీడియాలో ఎండగట్టాలి

- బీఆర్ఎస్ శ్రేణులకు హరీశ్ రావు పిలుపు
- పటాన్‌చెరులో పార్టీలోకి భారీగా చేరికలు



**సంగారెడ్డి, ఏప్రిల్ 2:**

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, మోసాలను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు వివరించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని బొల్లారంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ ఆరిఫ్ తన అనుచరులతో కలిసి గురువారం బీఆర్ఎస్ లో చేరారు. సీనియర్ నాయకులు బాలరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హరీశ్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

### సోషల్ మీడియానే కీలక ఆయుధం

ప్రస్తుత రాజకీయాల్లో సోషల్ మీడియా ప్రాముఖ్యతను హరీశ్ రావు ఈ సందర్భంగా వివరించారు. రాజకీయంగా ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉంటూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉన్న సమస్యలను వెలుగులోకి తేవడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర యువతను తీవ్రంగా దగా చేసిందని ఆయన మండిపడ్డారు. ఎన్నికలకు ముందు అమలుకాని హామీలతో గద్దెనెక్కి, అధికారంలోకి వచ్చాక నిలువునా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రెండేళ్లలో రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్ అని తేలిపోయిందని, జాబ్ క్యాలెండర్ ఊసే లేదని హరీశ్ రావు విమర్శించారు. వృద్ధులకు పెన్షన్లు పెంచలేదని, మహిళలకు నెలకు 2,500 రూపాయల ఆర్థిక సాయం అందడం లేదని ధ్వజమెత్తారు. రైతులను సైతం మాట తప్పి వంచించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే యువత ముందుకొచ్చి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ చేస్తున్న ప్రతి మోసాన్ని సామాన్య ప్రజలందరికీ తెలిసేలా చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు పార్టీ ఇన్‌ఛార్జి ఆదర్శ్ రెడ్డి సహా స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే గ్రామసభల లక్ష్యం

- 2047 విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుపుతాం
- తుమ్మలూరు గ్రామసభలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించడమే ప్రభుత్వ ధ్యేయం



**రంగారెడ్డి, ఏప్రిల్ 2:**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామసభలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మహేశ్వరం మండలం తుమ్మలూరులో నిర్వహించిన గ్రామసభలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కే. రామకృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డితో పాటు ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

### ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

2047 విజన్‌తో తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది ముఖ్యమంత్రి ఆకాంక్ష అని సీఎస్ తెలిపారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రగతి ప్రస్థానంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని వివరించారు.

### సంక్షేమ పథకాల అమలు

ప్రభుత్వ పథకాలతో పాటు కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు సీఎస్ వెల్లడించారు. అన్ని హాస్టళ్లు, పాఠశాలల్లో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

### మహిళా సాధికారతకు పెద్దపీట

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రామకృష్ణారావు తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన అందజేశారు. గ్రామసభ ద్వారా అందిన దరఖాస్తులను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



# మేం పాలకులం కాదు.. సేవకులం

**99 రోజుల ప్రగతి ప్రణాళిక ఒక దీక్ష.. సీఎం రేవంత్ రెడ్డి**

**ప్రతి గడపకు పథకాలు చేరడమే లక్ష్యమని వెల్లడి**

**హైదరాబాద్, ఏప్రిల్ 2 :** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్రమంతటా గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు తన సందేశాన్ని అందించారు. అధికారులు గ్రామ సభల్లో ఈ లేఖను చదివి వినిపించారు. తమ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాల మూడు నెలలు పూర్తయిందని సీఎం గుర్తు చేశారు. గత పాలకుల తప్పులను సరిదిద్దుతూ, ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ సంక్షేమం కోసం పని చేస్తున్నామని తెలిపారు. తాము పాలకులం కాదని, ప్రజల ఆకాంక్షలే పరమావధిగా పనిచేసే సేవకులం అని ఆయన స్పష్టం చేశారు. వరుస ఎన్నికల విజయాలు తమ బాధ్యతను మరింత పెంచాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు కేవలం కాగితాల మీద కాకుండా ప్రజల జీవితాల్లో మార్పు తేవాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మార్చి 6 నుండి 99 రోజుల పాటు సాగే ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా కొనసాగాలని కోరారు. ఊరు వాడ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు శ్రమించాలని ఆదేశించారు. వేగంగా ఫైళ్ల క్లియరెన్స్, కార్యాలయాల్లో పరిశుభ్రత, పారదర్శకత ఉండాలని సూచించారు. మహాలక్ష్మి ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలపాలన్నది తమ సంకల్పమని ప్రకటించారు. క్యూర్, ప్యూర్, రేర్ గా రాష్ట్రాన్ని వర్గీకరించి సేవ, తయారీ, వ్యవసాయ రంగాల్లో ఆదర్శంగా ఎదగాలని కోరారు. నాలుగు కోట్ల ప్రజలు ఒక్కటై ఈ కలను సాకారం చేయాలని, తన దీక్షలో ప్రతి తెలంగాణ బిడ్డ భాగస్వామి కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ మహా యజ్ఞంలో ప్రజలందరి సహకారం కావాలని ఆయన తన సందేశంలో వివరించారు.

# ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు

**జూన్ 12న తిరిగి ప్రారంభం కానున్న పాఠశాలలు**



**హైదరాబాద్, ఏప్రిల్ 2:** ఎండలు మండుతున్న వేళ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు, తల్లిదండ్రులకు తీపి కబురు అందించింది. ఈ ఏడాది వేసవి సెలవుల షెడ్యూల్‌ను విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఏప్రిల్ 24వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు మొత్తం 48 రోజుల పాటు బడులకు సెలవులు ఉండనున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు ఈ సెలవులు వర్తిస్తాయి. సుదీర్ఘ విరామం తర్వాత జూన్ 12న పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. సెలవులు ప్రారంభమయ్యే లోపు నిర్దేశించిన సిలబస్ పూర్తి చేయాలని ప్రభుత్వం పాఠశాల యాజమాన్యాలను ఆదేశించింది. చదువుకు ఆటంకం కలగకుండా అవసరమైతే వారానికి ఒకసారి అదనపు తరగతులు నిర్వహించుకోవచ్చని సూచించింది. పరీక్షలు కూడా ఈ లోపే పూర్తి చేయాలని విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

# క్యాటరింగ్ ముసుగులో కంత్రీ పనులు

- అదనపు బిల్లుల కోసం మహిళల ఫొటోలతో బ్లాక్ మెయిల్
- మోండా మార్కెట్ కు చెందిన కేటుగాడి అరెస్ట్

**హైదరాబాద్, ఏప్రిల్ 2 :** చేసేది క్యాటరింగ్ వ్యాపారమే అయినా చాటుమాటుగా కంత్రీ పనులకు పాల్పడుతున్న ఓ కేటుగాడిని పోలీసులు అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్ పరిధిలోని మోండా మార్కెట్‌కు చెందిన వన్నూరు స్వామి అలియాస్ అంజి కిరణ్ స్థానికంగా క్యాటరింగ్ నిర్వహిస్తున్నాడు. విందులు, ఫంక్షన్లకు భోజనం సరఫరా చేయడంతో పాటు వడ్డించేందుకు కుర్రాళ్లను పంపుతుంటాడు. అయితే ఈ క్యాటరింగ్ చాటున అతడు దగుల్బాజీ పనులకు పాల్పడుతున్నాడు. ముందే మాట్లాడుకున్న దాని కంటే అదనంగా డబ్బులు డిమాండ్ చేస్తూ ఫంక్షన్లలో దొంగచాటుగా మహిళల ఫొటోలు తీసి బ్లాక్ మెయిలింగ్ కు దిగుతున్నాడు.

### అదనపు డబ్బుల కోసం వేధింపులు

మోండా మార్కెట్‌లో నివసిస్తున్న ఓ వ్యక్తి తన ఇంట్లో జరుగుతున్న శుభకార్యం కోసం అంజి కిరణ్ కు క్యాటరింగ్ ఆర్డర్ ఇచ్చాడు. ప్లేట్ భోజనం ధర, సిబ్బంది ఖర్చులు అన్నీ ముందే మాట్లాడుకున్నారు. తీరా ఫంక్షన్ ముగిశాక అంజి కిరణ్ ఏవేవో ఛార్జీల పేరుతో అదనంగా డబ్బులు డిమాండ్ చేశాడు. ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తే గొడవకు దిగి అసభ్యంగా దూషించాడు. ఫంక్షన్‌కు వచ్చిన మహిళల ఫొటోలు దొంగచాటుగా తీశానని, అడిగిన డబ్బులు ఇవ్వకపోతే వాటిని మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతానని బెదిరించాడు.

### గతంలోనూ రెండు కేసులు

నిందితుడి తీరుతో విసిగిపోయిన బాధిత కుటుంబం వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు అంజి కిరణ్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. ఇలాంటి బ్లాక్ మెయిలింగ్ బెదిరింపులకు పాల్పడినందుకు గతంలో కూడా ఇతనిపై రెండు కేసులు నమోదైనట్లు దర్యాప్తులో తేలింది. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

# టెర్రరిస్టుల్లా ప్రతిపక్షాల తీరు

## ఎన్నికల్లో ఓడినా వాళ్లకు జ్ఞానోదయం కాలేదు

- విపక్షాలపై మంత్రి పొంగులేటి ధ్వజం
- 45 రోజుల తర్వాత జిల్లాకో మండలంలో 'భూభారతి'
- ప్రతి సర్వే నంబర్‌కూ ఆధార్ తరహాలో 'భూధార్'



**ఆమనగల్, ఏప్రిల్ 2:** అసెంబ్లీలో ప్రతిపక్ష నేతలు టెర్రరిస్టుల్లా ప్రవర్తించారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వరుస ఎన్నికల్లో ఓడిపోయినా వారికి ఇంకా జ్ఞానోదయం కాలేదని విమర్శించారు. గత ప్రభుత్వం అరాచకాలకు పాల్పడితే, ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తోందని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలోని మిఠాయిపల్లిలో గురువారం జరిగిన గ్రామసభలో 'ఇంటిగ్రేటెడ్ భూభారతి' పోర్టల్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.

### చేతిలోని ఫోన్‌తోనే సేవలు

ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ భూభారతి పోర్టల్‌ను రూపొందించామని మంత్రి తెలిపారు. ఆమనగల్ తో పాటు ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, నారాయణపేట జిల్లా కొస్గి మండలాల్లో ప్రయోగాత్మకంగా దీనిని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. 45 రోజుల పాటు ఈ విధానాన్ని పరిశీలించి, అవసరమైన మార్పులతో ప్రతి జిల్లాలో ఒక మండలంలో ఈ సేవలు ప్రారంభిస్తామన్నారు. పేదలు ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేకుండా తమ చేతిలోని స్మార్ట్ ఫోన్ ద్వారానే ఈ సేవలు పొందవచ్చని వివరించారు. ప్రతి భూమికి ఆధార్ తరహాలో 'భూధార్' నంబర్ కేటాయిస్తామని ప్రకటించారు.

### సాదాబైనామాలకు త్వరలో మోక్షం

గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వల్ల 9.52 లక్షల సాదాబైనామా దరఖాస్తులు పెండింగ్ లో పడ్డాయని పొంగులేటి ఆవేదన వ్యక్తం చేశారు. సాగుచేస్తూ అధీనంలో ఉన్న భూములకు సంబంధించి సదరు వ్యక్తుల సమ్మతి తీసుకుని వారికే పట్టాలు ఇచ్చేలా భూభారతిలో సవరణలు చేశామన్నారు. మున్సిపాలిటీలుగా మారిన గ్రామాలకు కూడా సాదాబైనామాలు వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు. సర్వే విషయంలో పాత పద్ధతులకు స్వస్తి పలికి 411 రోవర్లతో కచ్చితమైన సర్వే చేయిస్తున్నామని, త్వరలో మరో 400 రోవర్లు రాబోతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో త్వరలోనే తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనాలకు శంకుస్థాపన చేస్తానని మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి, రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ బంద్ సక్సెస్..

- దిగివచ్చిన పౌల్ట్రీలు
- వరంగల్ జిల్లాలో సమ్మె విరమించిన వ్యాపారులు
- 185 నుంచి 125 రూపాయలకు తగ్గిన బర్డ్ ధర
- హైదరాబాద్‌లో కొనసాగుతున్న మార్జిన్ వివాదం
- కిలోకు 40 రూపాయలు ఇస్తున్నామన్న కోఆర్డినేషన్ కమిటీ



**హైదరాబాద్, ఏప్రిల్ 2 :** చికెన్ షాపుల నిర్వాహకులు చేపట్టిన బంద్ దెబ్బకు పౌల్ట్రీ కంపెనీలు దిగివచ్చాయి. వరంగల్ జిల్లాలో పౌల్ట్రీ యాజమాన్యాలు బర్డ్ ధరను 185 రూపాయల నుంచి 125 రూపాయలకు తగ్గించాయి. చికెన్ సెంటర్ల నిర్వాహకులకు గతంలో మాదిరిగానే కిలోకు 15 రూపాయలకు పైగా మార్జిన్ ఇచ్చేందుకు అంగీకరించడంతో ఉమ్మడి వరంగల్ జిల్లా బ్రాయిలర్ ట్రేడర్స్ అసోసియేషన్ బంద్‌ను విరమించుకుంది. ఒక్కరోజు బంద్‌తో నాటుకోళ్లు, మాంసం అమ్మకాలకు భారీగా డిమాండ్ పెరిగింది. బ్రాయిలర్ అందుబాటులో లేకపోవడంతో సాధారణ రోజుల కంటే మాంసం విక్రయాలు 20 నుంచి 25 శాతం వరకు పెరిగినట్లు వ్యాపారులు తెలిపారు.

### హైదరాబాద్‌లో కోఆర్డినేషన్ కమిటీ వివరణ

చికెన్ రేటు మార్జిన్ విషయంలో రిటైల్ వ్యాపారులు పొంతన లేకుండా వ్యవహరిస్తున్నారని బ్రాయిలర్ ఇంటిగ్రేషన్ కో ఆర్డినేషన్ కమిటీ నాయకులు రామిరెడ్డి, బాలసుబ్రహ్మణ్యన్, రాజిరెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ సోమాజిగూడలో గురువారం వారు మీడియాతో మాట్లాడారు. తాము కొన్నేళ్లుగా కిలోకు 40 రూపాయల మార్జిన్ ఇస్తుంటే కొందరు కావాలనే వ్యాపారులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కంపెనీలు నష్టాల్లో ఉన్నా కస్టమర్లపై భారం పడకుండా రేటు నిర్ణయిస్తున్నామని స్పష్టం చేశారు. రిటైల్ వ్యాపారులతో చర్చలకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

### కొనసాగుతున్న రిటైల్ షాపుల ఆందోళన

మరోవైపు తెలంగాణ రాష్ట్ర రిటైల్ చికెన్ షాప్స్ అసోసియేషన్ బంద్ రెండో రోజుకు చేరుకుంది. మార్జిన్‌ను 26 శాతం నుంచి 16 శాతానికి తగ్గించడాన్ని నిరసిస్తూ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద అసోసియేషన్ ప్రతినిధులు రాజు, శ్రీనివాస్, గోపి, యాదగిరి, వేముల శ్రీనివాస్ తదితరులు ఆందోళన చేపట్టారు. బుధవారం జరిగిన ఈ ధర్నాలో వరంగల్ జిల్లాకు చెందిన వ్యాపారులు సైతం పాల్గొన్నారు. చిల్లర చికెన్ వ్యాపారులను దెబ్బతీసేలా పౌల్ట్రీ కంపెనీలు కుట్ర చేస్తున్నాయని వారు ఆరోపించారు. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని విధానపరంగా చికెన్ ధరలు, కమీషన్ మార్జిన్ నిర్ణయించాలని వారు డిమాండ్ చేశారు.

# మల్టీప్లెక్స్ బాటలో సింగిల్ స్క్రీన్లు

- నేటి నుంచే పర్సంటేజీ విధానం అమలు
- హైదరాబాద్‌లోని 23 థియేటర్ల కీలక నిర్ణయం
- మనుగడ కోసమేనన్న ఎగ్జిబిటర్లు




**హైదరాబాద్, ఏప్రిల్ 1:** తెలంగాణ రాష్ట్రంలోని వేలాది మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక తీపి కబురు అందించింది. గత కొన్నేళ్లుగా వేతనాల చెల్లింపులో ఎదురవుతున్న తీవ్ర జాప్యం, మధ్యవర్తుల అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఏప్రిల్ నెల నుంచి ఈ ఉద్యోగులందరికీ నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోనే జీతాలు జమ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. సాధారణంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా వేతనాలు అందుతుంటాయి. దీనివల్ల కమిషన్ల పేరిట కొంత మొత్తం కట్ అవ్వడమే కాకుండా, నెలల తరబడి జీతాలు రాక కార్మికులు ఇబ్బందులు పడేవారు. తాజా నిర్ణయంతో మున్సిపాలిటీలు, గురుకులాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య శాఖ , మైనార్టీ సంక్షేమ శాఖల్లో పనిచేసే వేలాది మందికి లబ్ధి చేకూరనుంది. నేరుగా ఖాతాల్లో జమ కావడం వల్ల పారదర్శకత పెరుగుతుంది. ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులకు ప్రస్తుతం ఏ విధంగానైతే 'ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' ద్వారా జీతాలు అందుతున్నాయో, అదే విధానాన్ని కాంట్రాక్ట్ సిబ్బందికి కూడా వర్తింపజేస్తున్నారు. దీని కోసం ఇప్పటికే అన్ని జిల్లాల అధికారులు సిబ్బంది ఆధార్ కార్డులను వారి బ్యాంక్ ఖాతాలతో అనుసంధానం చేసే పక్రియను పూర్తి చేశారు. ఉన్నతాధికారులకు ఇందుకు సంబంధించిన డేటాను కూడా పంపడం జరిగింది. ముఖ్యంగా మున్సిపాలిటీల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, టెక్నికల్ వర్కర్లు గతంలో అనేక కష్టాలు పడేవారు. స్థానిక పన్నులు వసూలైతేనే జీతాలు ఇస్తామనే నిబంధనలతో అధికారులు వారిపై ఒత్తిడి తెచ్చేవారు. టార్గెట్లు పూర్తికాకపోతే నెలల తరబడి వేతనాలు ఆగిపోయేవి. దీంతో కార్మికులు తమ నిత్యవసరాల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పుల పాలయ్యేవారు. ఇప్పుడు ప్రభుత్వం నేరుగా నిధులు విడుదల చేయనుండటంతో, పన్నుల వసూళ్లతో సంబంధం లేకుండా ప్రతి నెలా ఒకటో తేదీనే జీతం వచ్చే అవకాశం ఏర్పడింది.




సంపాదకీయం

# జగన్.. చపలచిత్త రాజకీయాలు!

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజకీయాలు సూస్తుంటే ..ఇంతటి అపరిపక్వ రాజకీయ నేతను చూసి ఉండమేమో అనిపిస్తుంది. చంద్రబాబు మీద వ్యతిరేకత ఉన్నవారు సైతం రాజధాని విషయంలో వ్యతిరేకించడం లేదు. ఏ విషయంలోనూ స్పష్టత లేని జగన్ ఐదేళ్ల పాటు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేశారు. అతి తక్కువ సమయంలో సిఎంగా ప్రజలు ఆదరిస్తే, దానిని అద్భుత అవకాశంగా తీసుకుని, దార్శనికతను ప్రదర్శించాల్సిన జగన్, తన ఫ్యాక్షన్ రాజకీయతనుజోడించి అభాసుపాలయ్యారు. అధికారంలో ఉండగా మూడు రాజధానులు అంటూ, రాజధాని రైతులను రాచిరంపాన పెట్టారు. అమరావతి ని వేశ్యల రాజధాని అన్నారు. అదో కమ్మ సామ్రాజ్యం అన్నారు. మూడు రాజధానులంటూ ఊదరగొట్టి, అసలు రాజధాని లేకుండా ఐదేళ్లు కాలం గడిపారు. ఇప్పుడేమో మావిగన్ అంటూ జగన్ కొత్త పల్లవి అందుకున్నారు. ఇవన్నీ చూస్తుంటే జగన్‌లో ఓ అపరిచితుడు ఉన్నాడా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. రాజధాని అమరావతి రైతులకు న్యాయం జరగడం లేదంటున్న వ్యక్తి, తన సొంతింట్లో సొంత చెల్లెలికి మాత్రం న్యాయం చ ఏయడం లేదు. హక్కుగా ఉన్న ఆస్తిని పంచడం లేదు. తల్లి చెప్పినా వినడం లేదు. అంతెందుకు రాజధాని విషయంలో ఏం మాట్లాడుతున్నారో ఆయనకైనా అర్థం అవుతందా అన్నది అర్థం కావడం లేదు. మూడు రాజధానులు అన్నారు. అసలు రాజధాని అవసరం లేదంటున్నాడు. మావిగన్ అంటున్నాడు. అంటే చిత్తశుద్ధి, స్థిర సంకల్పం లేని రాజకీయ నేతగా జగన్‌ను చూడాలి. ఇలాంటి వారు అధికారంలో ఉండగా ఎంతగా తెగించారో చూశాం. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానుల పాట పాడిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్.. ఇప్పుడు 'ప్లాన్-బి' పేరుతో కొత్త పల్లవి అందుకున్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ నచ్చకపోతే.. ప్లాన్-బీ కింద మచిలీపట్నం (మా) -విజయవాడ (వి)-గుంటూరు (గన్) నగరాలను రాజధానిగా అభివృద్ధి చేయొచ్చని సెలవిచ్చారు. దీనికి ఎంచక్కా 'మావిగన్' అని పేరు పెట్టొచ్చన్నారు. 'గన్'లో తన పేరు ఉన్నందున, అది నచ్చకపోతే ఇంకోపేరు పెట్టుకోవచ్చని కూడా సలహా ఇచ్చారు. మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు మధ్య 110 కిలోమీటర్ల హైవే ప్రాంతం పరిధిలో 110 ఎకరాల్లో రాజధాని నగరాన్ని ఏర్పాటు చేయొచ్చని జగన్ పేర్కొన్నారు. 'మావిగన్'పై తన అభిప్రాయాన్ని విన్నాక .. రాష్ట్ర ప్రజలు తనతో ఏకీభవిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి మాత్రం ఆచరణ సాధ్యం కాదని తేల్చేశారు. భవిష్యత్తులో తమ ప్రభుత్వం వచ్చాక అసెంబ్లీలో చట్ట సవరణ ద్వారా రాజధానిని మార్చేస్తామని కూడా ప్రకటించారు. గతంలో తుగ్లక్ కూడా ఇలాగే చేశారు. ఇష్టం వచ్చినట్లుగా రాజధానిని మార్చేశారు. ఇప్పుడు జగన్ చేస్తున్న లేదా చెబుతున్నది అలాగే ఉంది. అంతెందుకు అసలు రాష్ట్రాలకు రాజదాని అసవరం లేదని సెలవిచ్చారు. గతంలో ఆయనగారు తాను అంటే సిఎం ఎక్కడ ఉంటే అదే రాజధాని అన్నారు. దీనిపై మాజీమంత్రి సోమిరెడ్డి సెటైర్లు వేశారు. లాట్రిన్‌లో ఉంటే అదే రాజధాని అవుతుందనుకోవాలా అని ఆన్నారు. రాజ్యాంగంలో దేశ రాజధానిపై నిర్వచనం ఉందే తప్ప.. రాష్ట్రాల రాజధాని ప్రస్తావనే ఎక్కడా లేదని జగన్ చెప్పడం ఆయన అవివేకానికి పరాకాష్టగా చెప్పుకోవాలి. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో చట్ట సవరణ చేసినా నిలువదంటున్నారు. భవిష్యత్‌లో ప్రజాభీష్టం మేరకు ఏర్పడే రాష్ట్రప్రభుత్వం.. రాజధానిని అమరావతి నుంచి మారు-స్తూ చట్టసవరణ చేయవచ్చని కూడా సెలవిచ్చారు. అమరావతికి తాను ఏనాడూ వ్యతిరేకం కాదని, అందుకే శాసన రాజధానిగా ఏర్పాటు చేశానని తెలిపారు. అమరావతికి ఏ ఒక్కరూ వ్యతిరేకం కాదని, రాజధాని పేరిట చేస్తున్న అవినీతికే వ్యతిరేకమని చెప్పారు. అమరావతిలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ కంటే తానే ఎక్కువ కాలం కాపురం చేశానని జగన్ చెప్పుకున్నారు. తనకు అమరావతిపై అభిమానం ఉందనేందుకు చంద్రబాబు కంటే ముందుగానే తాడేపల్లిలో సొంత ఇల్లు కట్టుకున్నానని.. ప్రస్తుతం అదే భూమిపై ఉండడమే సాక్ష్యమన్నారు. ఇలా అర్థంపర్థం లేని వ్యాఖ్యలు, వాదనలు జగన్ రాజకీయ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అతనిలోని నిరంకుశ విధానాలు బటయకు వస్తున్నాయి. అధికారంలో ఉంటే ఎంతటి విధ్వంసానికి అయినా తెగిస్తారని ప్రజావేదిక కూల్చివేతతో చూపారు. మద్యపాన నిషేధం పేరుతో మద్యంపై దందా చేశారు. ఒక్కటేమిటి సకల వ్యవస్థలను భ్రష్టు పట్టించి, బటన్ నొక్కుడుతో రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారు. అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారు. విశాఖ భీమిలిలో ప్యాలెస్‌లు కట్టుకుని తన రాజరిక పోకడలను చాటారు. అందుకే ఇప్పుడు జగన్ తననకున్న కాస్తా ఇమేజ్‌ను బజారున పడేసుకున్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించడం ద్వారా వైసీపీతో పాటు జగన్ జాతీయ రాజకీయాల్లో భ్రష్ట చరిత్రను లిఖించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి సంబంధించిన బిల్లును.. వైసీపీ తప్ప అన్ని పార్టీలూ సంపూర్ణంగా సమర్థించాయి. బిల్లును వ్యతిరేకించొద్దు.. మద్దతు ఇవ్వొద్దన్నది తొలుత వైసీపీ తీసుకున్న నిర్ణయం. అయితే కాంగ్రెస్ తెలంగాణ ఎంపీలు సైతం అమరావతికి మద్దతిస్తూ మాట్లాడడంతో వైసీపీ నాయకత్వానికి దిక్కుతోచలేదు. చివరకు వ్యతిరేకిస్తూ ఆ పార్టీ ఎంపీలు వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును విమర్శిస్తూ వైసీపీ లోక్‌సభాపక్ష నేత మిథున్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని గానీ.. ఆ పార్టీ ఎంపీల వాకౌట్‌ను గానీ సభలో ఎవరూ పట్టించుకోలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగుస్తున్న వేళ, అకస్మాత్తుగా బిల్లును తెరపైకి తేవడం.. దానికి ముందే అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి పంపాలని స్వయంగా ప్రధాని కార్యాలయం రాష్ట్రప్రభుత్వానికి సూచించడం.. ఆగమేఘాలపై కూటమి ప్రభుత్వం అత్యవసరంగా అసెంబ్లీని సమావేశపరచి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం.. శాసనమండలిలో పెట్టనవసరం లేదని తేల్చడం.. ఆ వెంటనే కేంద్రం బిల్లును తీసుకురావడం.. శరవేగంతో జరిగిన ఈ పరిణామాలతో జగన్ ఉక్కిరిబిక్కిరి అయ్యారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓవైపు మతపరమైన, కుటుంబపరమైన వివాదాలు జగన్‌ని చుట్టుముడుతున్న వేళ, ఇప్పుడు అమరావతితో రాజకీయంగా సమాధి తవ్వుకున్నట్లుగానే భావించాలి. వర్తమాన రాజకీయాలలో జగన్ తనవికృత రాజకీయ మేథను ప్రదర్శించి మరొకరు సాటిరారని ప్రచారం చేసుకున్నారు. ఇలాంటి రాజకీయ నేతల వల్ల ప్రజలకు కానీ, రాష్ట్రానికి కానీ మేలు జరగదు. ఫక్తు ఫూడల్ వ్యవస్థకు పునాదిగా జగన్ రాజకీయ ఆలోచనలు అద్దం పడుతున్నాయి.

# దేశంలో డిజిటల్ జనగణన ప్రారంభం

- స్వయంగా వివరాలు నమోదు చేసుకున్న రాష్ట్రపతి, ప్రధాని!
- తొలిసారిగా ఆన్‌లైన్ పోర్టల్, మొబైల్ యాప్ ద్వారా గణన
- మొదటి రోజే 55 వేల కుటుంబాల స్వీయ నమోదు..
- ఈసారి కులగణన కూడా!






**న్యూఢిల్లీ, ఏప్రిల్2:** భారతదేశ చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైంది. దేశవ్యాప్తంగా మొదటిసారిగా పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న జనగణన ప్రక్రియ బుధవారం లాంఛనంగా ప్రారంభమైంది. దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఎనిమిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ కార్యక్రమం మొదలైంది. ఈ చారిత్రాత్మక స్వీయ నమోదు ప్రక్రియలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొని తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన కుటుంబ వివరాలను నమోదు చేయగా, ప్రధాని నరేంద్ర మోదీ కూడా డిజిటల్ పద్ధతిలో వివరాలు సమర్పించారు. దేశాభివృద్ధిలో కీలకమైన ఈ ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ప్రధాని పిలుపునిచ్చారు. వీరితో పాటు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. అధికారుల గణాంకాల ప్రకారం, జనగణన ప్రారంభమైన తొలిరోజే సుమారు 55 వేల కుటుంబాలు స్వీయ నమోదు సదుపాయాన్ని వినియోగించుకోవడం విశేషం.

### రెండు దశల్లో ప్రక్రియ - 16 భాషల్లో యాప్

ఈసారి జనగణనను ప్రభుత్వం రెండు దశల్లో నిర్వహిస్తోంది. మొదటి దశలో గృహాల గణన, రెండో దశలో జనాభా లెక్కింపు చేపడతారు. ఈసారి ప్రత్యేకంగా కులగణన కూడా ఉండటంతో దీనికి ప్రాధాన్యత పెరిగింది. ప్రజలు తమకు వీలైన సమయంలో ఆన్‌లైన్ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా 16 భాషల్లో వివరాలను నమోదు చేసుకోవచ్చు. ఏప్రిల్ 1 నుండి సెప్టెంబర్ 30 వరకు మొదటి దశ ప్రక్రియ కొనసాగుతుంది. ప్రతి రాష్ట్రంలో క్షేత్రస్థాయి సర్వేకు 15 రోజుల ముందే స్వీయ నమోదు ప్రక్రియ అందుబాటులో ఉంటుందని అధికారులు వెల్లడించారు.

# హర్మూజ్ జలసంధి పునరుద్ధరణకు 40 దేశాల కసరత్తు

- భారత్‌కు ఆహ్వానం!
- బ్రిటన్ నేతృత్వంలో కీలక సమావేశం..
- వర్చువల్‌గా పాల్గొననున్న విదేశాంగ కార్యదర్శి
- చమురు రవాణాకు ఆటంకం కలగకుండా అంతర్జాతీయ ప్రయత్నాలు



**న్యూఢిల్లీ:** ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని తెరిపించేందుకు అంతర్జాతీయ స్థాయిలో ముమ్మర ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇరాన్ ఈ జలసంధిని మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం పడుతున్న నేపథ్యంలో, బ్రిటన్ నేతృత్వంలో ఒక కీలక సమావేశం ఏర్పాటు కానుంది. ఈ చర్చల్లో పాల్గొనాల్సిందిగా భారత్ సహా 40కి పైగా దేశాలను ఆహ్వానించారు.

### భారత్ భాగస్వామ్యం

బ్రిటన్ ఏర్పాటు చేయనున్న ఈ సమావేశానికి భారత్ తరఫున విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వర్చువల్‌గా హాజరుకానున్నట్లు కేంద్ర ప్రభుత్వం ధ్రువీకరించింది. అయితే, ఈ సమావేశంలో అమెరికా పాల్గొనకపోవడం గమనార్హం. అంతర్జాతీయ వాణిజ్యానికి, ముఖ్యంగా భారతదేశ ఇంధన అవసరాలకు హర్మూజ్ జలసంధి గుండా సాగే నౌకాయానం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం కావడంతో భారత్ ఈ చర్చలను కీలకంగా భావిస్తోంది.

### సురక్షిత రవాణాపై దృష్టి:

జలసంధిలో నౌకలు నిరాటంకంగా, సురక్షితంగా ప్రయాణించేలా చూడటంపై భారత్ ఇప్పటికే ఇరాన్ సహా పలు దేశాలతో దౌత్యపరమైన సంప్రదింపులు జరుపుతోంది. ఈ చర్చలు సత్ఫలితాలను ఇస్తున్నాయని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జయస్వాల్ వెల్లడించారు. అంతర్జాతీయ చమురు మార్కెట్‌లో స్థిరత్వం రావాలంటే హర్మూజ్ జలసంధి గుండా రవాణా పునరుద్ధరణ అనివార్యమని భారత్ తన గళాన్ని వినిపిస్తోంది. ఈ 40 దేశాల ఉమ్మడి ప్రయత్నం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై యుద్ధం చూపిస్తున్న ప్రభావాన్ని తగ్గించే దిశగా ఒక కీలక అడుగుగా భావించవచ్చు.

# అమెరికా తలవంచే వరకు యుద్ధం ఆగదు

### ఇరాన్ సైన్యం తీవ్ర హెచ్చరిక!

### మా సామర్థ్యం దెబ్బతినలేదు.. ట్రంప్ వ్యాఖ్యలు అవాస్తవం

### భారత మిత్రులు సురక్షితమే: ఇరాన్ భరోసా

**ఢిల్లీ:** పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాల నేపథ్యంలో ఇరాన్ సైన్యం అమెరికాపై నిప్పులు చెరిగింది. ఇరాన్ నౌకాదళం, వాయుసేన బలహీనపడ్డాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ మిలిటరీ కమాండ్ తీవ్రంగా ఖండించింది. అమెరికా అవమానానికి గురై, పశ్చాత్తాపంతో లొంగిపోయే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ అధికారిక మీడియా ఒక ప్రకటనను విడుదల చేసింది.

### ట్రంప్ వాదనలు అవాస్తవం:

తమ సైనిక మౌలిక సదుపాయాలు, క్షిపణి వ్యవస్థలు, డ్రోన్ కేంద్రాలను ధ్వంసం చేశామన్న ట్రంప్ ప్రకటనలో నిజం లేదని ఇరాన్ స్పష్టం చేసింది. అమెరికా నిఘా వర్గాలకు తమ వ్యూహాత్మక సామర్థ్యాల గురించి పూర్తి సమాచారం లేదని ఎద్దేవా చేసింది. ఇరాన్‌ను 'రాతి యుగం'లోకి పంపిస్తామన్న ట్రంప్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. చిన్నారుల హత్యలు, మానవత్వానికి మచ్చ తెచ్చే నేరాలను ఆధునిక ప్రపంచంలోకి తెస్తున్న అమెరికాయే అసలైన రాతియుగపు ఆలోచనలు చేస్తోందని దుయ్యబట్టింది. అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలు తమ వద్ద పటిష్టంగా ఉన్నాయని పునరుద్ఘాటించింది.

### భారతీయులకు భరోసా:

యుద్ధ ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం కీలక ప్రకటన చేసింది. పశ్చిమాసియాలో ఉన్న 'భారత మిత్రులు' అందరూ సురక్షితంగా ఉన్నారని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని 'ఎక్స్' వేదికగా భరోసా ఇచ్చింది. అంతకుముందు హర్మూజ్ జలసంధి భవిష్యత్తును ఇరాన్, ఒమన్ దేశాలు మాత్రమే నిర్ణయిస్తాయని దక్షిణాఫ్రికాలోని ఇరాన్ రాయబార కార్యాలయం చేసిన పోస్టును రీట్వీట్ చేస్తూ, భారతీయుల భద్రతపై స్పష్టతనిచ్చింది. ఈ పరిణామాలు అంతర్జాతీయ స్థాయిలో యుద్ధ తీవ్రత ఏ స్థాయికి చేరుతుందోనన్న ఆందోళనను పెంచుతున్నాయి.


# ట్రంప్ వ్యాఖ్యలపై మేక్రాన్ సీరియస్

- 'అవి ఆయన స్థాయికి తగవు' అంటూ చురకలు!
- ఫ్రాన్స్ అధ్యక్షుడిపై అమెరికా అధ్యక్షుడి వ్యక్తిగత విమర్శలు
- వ్యక్తిగత దూషణలు మాని పశ్చిమాసియాపై దృష్టి పెట్టాలని సూచన

**ఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌ల మధ్య మాటల యుద్ధం ముదిరింది. మేక్రాన్‌ను 'భార్యా బాధితుడు' అంటూ ట్రంప్ చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలపై మేక్రాన్ ఘాటుగా స్పందించారు. ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలపై స్పందించాల్సిన అవసరం తనకు లేదని, అవి ఒక దేశ అధ్యక్షుడి స్థాయికి ఏమాత్రం తగవని ఆయన హితవు పలికారు. అమెరికా అధ్యక్ష భవనంలో ఇటీవల జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. మేక్రాన్ సతీమణి బ్రిగిట్టే ఆయనను చాలా దారుణంగా చూస్తుందని ఎగతాళి చేశారు. గతంలో మేక్రాన్ దవడకు తగిలిన గాయం గురించి ప్రస్తావిస్తూ.. ఆ దెబ్బ నుంచి ఆయన ఇంకా కోలుకోలేదని పరిహసించారు. ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ఒకటి బయటకు రావడంతో అంతర్జాతీయ స్థాయిలో పెద్ద చర్చకు దారితీసింది. గతంలో బ్రిగిట్టే తన భర్తను తోసివేసినట్లు ఉన్న ఒక వీడియో వైరల్ కావడాన్ని సాకుగా తీసుకుని ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

### హుందాతనం ముఖ్యం:

ప్రస్తుతం సియోల్ పర్యటనలో ఉన్న మేక్రాన్, ట్రంప్ తీరును ఎండగట్టారు. ఇలాంటి వ్యక్తిగత విషయాలపై సమయం వృథా చేయడం కంటే, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, కాల్పుల విరమణ వంటి కీలక అంతర్జాతీయ అంశాలపై అమెరికా దృష్టి పెడితే మంచిదని సూచించారు. ఫ్రాన్స్ చట్టసభ సభ్యులు కూడా ట్రంప్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మిత్రదేశాల అధినేతల వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడటం దౌత్యపరంగా ఆమోదయోగ్యం కాదని వారు స్పష్టం చేశారు. ఈ పరిణామం అమెరికా, ఫ్రాన్స్ మధ్య ఉన్న సంబంధాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.





# కగార్ తూటాకు చిక్కని 'గణపతి'

మొదటి పేజీ తరువాయి...

మరణించారు. అయితే ముఖ్యులు మాత్రం ఆ రాష్ట్రల నుండి లొంగిపోలేదు.దీంతో గణపతి జాడ లేకుండా పోయింది.ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాల లోని బీర్పూర్ కు చెందిన లక్ష్మణరావు అలియాస్ గణపతి అలియాస్ రామన్న అలియాస్ సత్యం సార్ ఎమర్జెన్సీ తర్వాత 1976 నుండి అజ్ఞాతవాసం వెళ్లారు..80 నుండి పూర్తిగా కరీంనగర్ జిల్లాలోని పీపుల్స్ వార్ పార్టీ సానుభూతిప రులకు, నాయకులకు మాత్రమే అందుబా టులో ఉండే ఆయన ఆ తర్వాత తెలంగాణ కానీ ఇతర రాష్ట్రాల్లో కానీ ఉనికి కనిపించ కుండా జాగ్రత్త పడ్డారు .కేంద్ర సెక్రటరీ జనరల్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన ఒక సారి మాత్రమే ప్రెస్ మీట్ పెట్టారు..దేశంలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు లిస్టులో మొదటి స్థానంలో ఉన్న లక్ష్మణరావు అలియాస్ గణపతి కోసం దేశంలోని నిఘా వర్గాలు పోలీసులు మిలటరీ బలగాలు జల్లెడ పట్టి గాలిస్తున్న ప్పటికీ ఆయన ఆచూకీ కనుగొనలేకపో యారు .సిట్టింగ్ జనరల్ సెక్రటరీ గా ఉన్న బస్వరాజ్ ను చంపిన తర్వాత పార్టీ కలవర పడింది.మావోయిస్టు పార్టీకి సంబంధించిన వెయ్యి మంది నక్సలైట్లను ఆపరేషన్ ద్వారా మట్టి పెట్టారు .12 మంది కేంద్ర కమిటీ సభ్యులను ఎన్కౌంటర్లో కాల్చి చంపిన ప్రభుత్వం .ఎనిమిది మంది కేంద్ర కమిటీ సభ్యులను లొంగదీసుకున్నారు .ఇక పార్టీలో మిగిలిన గణపతి సహా విశ్వనాథ్ మరియు బీహార్ కు చెందిన మిశ్రా

బెస్ రా లాంటి వారితో పాటు మరో వంద మంది అజ్ఞాతవాసంలో ఉన్నట్లు అమిత్ షా పార్లమెంటులోనే ప్రకటించారు .దేశంలో 13 రాష్ట్రాల్లో విస్తరించిన మావోయిస్టు పార్టీ ఇప్పుడు నాలుగైదు జిల్లాలకు పరిమితమైంది ఇదంతా కూడా కేంద్ర ప్రభుత్వం పగడ్బందీగా ఆపరేషన్ తలపెట్టి అణిచివేయడంలో ఎక్కడో ఒక లోటుగా గణపతిని పట్టుకోలేకపోయామన్న అభిప్రాయంతో కేంద్ర ప్రభుత్వం ఆయన కోసం పెద్ద ఎత్తున గాలిస్తున్నారు. మార్చి 31 వరకు గణపతిని పట్టుకోగలిగితే మావోయిస్టు రహిత భారత్ గా ప్రకటించు కోవడానికి సన్నద్ధమైన కేంద్ర ప్రభుత్వం అటువైపు తిరిగి మరోసారి కేంద్రం సాహసం చేయలేకపోయింది. కారణం 'గణ పతి 'లాంటి మావోయిస్టు పార్టీ కీలక ఉద్యమ నిర్మాత అందులో వయోభారంతో ఉన్న నాయకుని పట్టుకోకపోవడం మిలిటరీ వైఫల్యంగా నిఘా వర్గాల లోపంగా కనిపి స్తుంది .లొంగిపోయిన మాజీ కీలక మావో యిస్టులు కూడా కీలక నాయకులు ఎవరు కూడా గణపతి గురించి తమకేమీ తెలియ దని చెప్పడంతో ఇక ఆయన ఆచూకీ కనిపె ట్టడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సాధ్యం కావడం లేదు .అమీషా పెట్టిన డెడ్లైన్ కాకుండా గడువు ముగిసిన తర్వాత గణపతి చిక్కినప్పటికీ అది అమిత్ షా డేట్ లైన్ కు ఘనత గా చెప్పుకునే అవకాశం చేజార్చడా నికే గణపతి...మరింతగా జాగ్రత్త పడుతు న్నట్లు సమాచారం .అయితే గణపతిని 50 ఏళ్ల క్రితం చూసినవారు ఇ ఇప్పుడు గణపతి ఎలా ఉంటారు ఆయనను చూడాలని ఉబ లాటపడుతున్న వారి సంఖ్య దేశంలో లక్షల్లోనే ఉంటుంది .గణపతి రాక కోసం ఆయన లొంగుబాటు కోసం తన తనయుడు శ్రీనివాస్ ఇటీవల వాయిస్ ను వైరల్ చేశారు. నాన్న మీరు రావాలి ,మిమ్మల్ని చూడాలని ఉంది అంటూ నీతో గడపాలని ఉంది అంటూ ఇచ్చిన వాయిస్ రికార్డ్ సంచలనం రేపింది ..ఆసక్తి కలిగించింది.!

## పెరుగుతున్న భక్తజనం..
# తరుగుతున్న సౌకర్యాలు



**ధర్మపురి క్షేత్రంపై ప్రత్యేక విశ్లేషణ**

గోదావరి నదీ సముత్తుంగ తరంగాల గలగలలు, వేద మంత్రోచ్చారణల స్వర ఝరి కలిసిన చోటు ధర్మపురి. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రం తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రాచీన, పవిత్ర మరియు ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన మహా పుణ్యక్షేత్రం. ఇక్కడి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కీర్తి అజరామరమై, దేశవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులను ఆధ్యాత్మిక అనుభూతిలో ఓలలాడిస్తోంది. సనాతన సాంప్రదాయాల సిరిగా, ప్రాచీన సంస్కృతీ సభ్యతలకు ఆలవాలంగా, వేద వేదాంగ శాస్త్రాగమ సకల కళలకు నిలయంగా భక్తి ప్రపత్తులకు అనాదిగా పట్టుకొమ్మగా నిలిచి ఉంది ఈ తీర్థ క్షేత్ర రాజం. బ్రహ్మ పుష్కరిణి మొదలుకొని యమధ ర్మరాజు, సత్యవతీ ఆలయం, బ్రహ్మ, విష్ణు మహేశ్వర త్రై మూర్త్య మూల విరాట్టుల వరకు, ఇక్కడి ప్రతి అడుగు ఒక పురాణ గాథను, ప్రతి రాయి ఒక చరిత్రను వినిపి స్తుంది.

అయితే, చరిత్ర, పురాణాలు మరియు సంస్కృతుల అపురూప సంగమంగా వెలుగొందుతున్న ఈ క్షేత్రం, భక్తుల సంఖ్య నానాటికి పెరుగుతున్నప్పటికీ, నేడు అనేక మౌలిక సమస్యల సుడిగుండంలో చిక్కుకోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. రానున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఈ లోపాలు మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉన్నందున, దేవస్థానం, మున్సిపాలిటీ మరియు జిల్లా యంత్రాంగం సమన్వయంతో తక్షణమే మేల్కొని యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సిన ఆవ శ్యకత ఎంతైనా ఉంది.

ధర్మపురి క్షేత్రాన్ని పట్టిపీడిస్తున్న సమస్యలలో అగ్రస్థా నంలో నిలిచేది పారిశుధ్య లోపం. పవిత్ర గోదావరి నదిలో స్నానాలు ఆచరించే భక్తుల సంఖ్య పెరగడం, తదనుగుణంగా ఘాట్ల వద్ద చెత్త నిర్వహణ లేకపోవడం వల్ల నదీ తీరం అపరిశుభ్రతకు నిలయంగా మారుతోంది. ప్లాస్టిక్ వ్యర్థాలు, పూజా సామాగ్రి అవశే షాలు నేరుగా నదిలోకి చేరుతుండటంతో నీటి కాలుష్యం తీవ్రమవుతోంది. మున్సిపల్ సిబ్బంది కొరత, పర్యవేక్షణ రాహిత్యం మరియు భక్తులలో అవగాహన లోపించడం ఈ పరిస్థితికి ప్రధాన కారణాలు. గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుంటే, లక్షలాది మంది తరలివచ్చే తరుణంలో ఇదే పరిస్థితి కొనసాగితే అది తీవ్రమైన ఆరోగ్య సంక్షోభానికి దారితీసే అవకాశం ఉంది. పారిశుధ్యం అంటే కేవలం ఊడ్చడం మాత్రమే కాదు, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ (Solid Waste Management) కూడా ముఖ్యం. నదిలోకి మురుగునీరు చేరకుండా మురుగునీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేయడం ఇప్పుడు అత్యవసరం.

దీనితో పాటు, ప్రస్తుతం అక్కడ నెలకొన్న తాగునీటి ఎద్దడి మరొక పెను సవాలుగా నిలుస్తోంది. వేసవిలో నీటి ఎద్దడి తీవ్రమవుతున్న నేపథ్యంలో, తాత్కాలిక ట్యాంకర్లు ఏమాత్రం సరిపోవడం లేదు. భవిష్యత్తు అవ సరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత నీటి సరఫరా వ్యవస్థ, అధునాతన ఫిల్టరేషన్ ప్లాంట్లు మరియు భారీ నీటి నిల్వ ట్యాంకుల నిర్మాణం చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

రవాణా మరియు వసతి సౌకర్యాల విషయంలోనూ ధర్మపురి తీవ్ర వెనుకబాటును ఎదుర్కొంటోంది. సంకు చితమైన రహదారులు పెరుగుతున్న వాహన రద్దీకి ఆటంకంగా మారుతున్నాయి. ముఖ్యంగా పుష్కరాల సమయంలో గతంలో సంభవించిన ట్రాఫిక్ గందర గోళం మరచిపోలేనిది. ధర్మపురి నుండి ధర్మారం, జగిత్యాల రూట్లలో కిలోమీటర్ల కొద్దీ వాహనాలు నిలిచి పోయిన ఉదంతాలు అనేకం. నాడు మంత్రులుగా ఉన్న హరీశ్ రావు, ఈటెల రాజేందర్ వంటి ప్రముఖులు సైతం గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుపోయా రంటే పరిస్థితి ఎంత భీతావహంగా ఉందో అర్థం చేసు కోవచ్చు. సరైన పార్కింగ్ స్థలాలు లేక భక్తులు రోడ్లపైనే వాహనాలు నిలపడం వల్ల ట్రాఫిక్ స్తంభించి, అత్యవసర సేవలకు సైతం అవరోధాలు ఎదురవుతున్నాయి.

వసతి విషయానికి వస్తే, దేవస్థానం వసతి గృహాలు భక్తుల తాకిడికి ఏమాత్రం చాలడం లేదు. పుష్కరాల వంటి సమయాల్లో వేలాది మంది భక్తులు సరైన ఆహారం అందక, నిద్రించడానికి నీడ లేక బహిరంగ ప్రదేశాల్లో, చెట్ల కింద తలదాచుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఇది భక్తుల భద్రతకు మాత్రమే కాదు, వారి ఆరోగ్యానికి కూడా పెద్ద ముప్పు.

గోదావరి ఘాట్ల పరిస్థితి కూడా అత్యంత ప్రమాదక రంగా తయారైంది. పాచి పట్టిన జారుడు మెట్లు భక్తులను మృత్యువు అంచులకు తీసుకెళ్తున్నాయి. రక్షణ కంచెల లేమి, తగినంత వెలుతురు లేకపోవడం వల్ల చీకటి పడితే నది తీరానికి వెళ్లాలంటేనే భక్తులు భయప డుతున్నారు. ఏటా చిన్నచిన్న ప్రమాదాలు సంభవిస్తున్నా అధికారులలో చలనం రాకపోవడం విచారకరం. భక్తుల ప్రాణాలకు రక్షణ కల్పించేలా కొత్తగా ఘాట్ల నిర్మాణం చేపట్టాలి. ప్రతి ఘాట్ వద్ద శిక్షణ పొందిన లైఫ్ గార్డులను, గజ ఈతగాళ్లను నియమించాలి.

అలాగే, వి ఐ పి ల తాకిడి పుష్కరాల సమయంలో ఒక ప్రధాన సమస్యగా మారుతోంది. సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా వి ఐ పి ల కోసం ప్రత్యేక రహదా రులు, ప్రత్యేక పార్కింగ్ స్థలాలు మరియు క్యూ లైన్లు ఏర్పాటు చేయాలి. అందరినీ ఒకే గాటన కడితే తొక్కిస లాటలు జరిగే ప్రమాదం ఉంది కాబట్టి, శాస్త్రీయమైన జనసందోహ నియంత్రణ (Crowd Management) పద్ధతులను అవలంబించాలి.

దేవస్థానం లోపల దర్శన విధానంలో విప్లవాత్మక మార్పులు రావాలి. భక్తులు గంటల తరబడి క్యూలలో వేచి ఉండకుండా టోకెన్ సిస్టమ్, ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ వంటి సౌకర్యాలను ప్రవేశ పెట్టాలి. ఆలయ పరిసరాల్లో సీసీటీవీ పర్యవేక్షణ పెంచి, ప్రతి కదలికను కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షించాలి. అదనపు భద్రతా సిబ్బందిని నియమించి భక్తులకు మార్గనిర్దేశం చేయాలి. మున్సిపల్ యంత్రాంగం ఆధ్వర్యంలో డ్రైనేజ్ వ్యవస్థను ఆధునికీకరించి, మురుగు నీరు రోడ్లపైకి రాకుండా చూడాలి. పుష్కరాల దృష్ట్యా భారీ ఎత్తున తాత్కాలిక వసతి శిబిరాలు, మెడికల్ క్యాంపులు, సంచార మరుగు దొడ్లు సిద్ధం చేయాల్సి ఉంటుంది.

ఇందుకు సంబంధించి నిపుణుల అంచనా ప్రకారం కనీసం 300 నుంచి 500 కోట్ల రూపాయల వరకు నిధులు అవసరమవుతాయని నిపుణులు చెపుతున్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మరియు దేవాదాయ శాఖ సమిష్టిగా ఈ నిధులను వెచ్చించడంతో పాటు, పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి. ధర్మపురిని ఒక "టెంపుల్ టౌన్"గా అభివృద్ధి చేసే ప్రణాళికలు కేవలం కాగితాలకే పరిమితం కాకూడదు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి డిజిటల్ డిస్ప్లే బోర్డులు, డ్రోన్ పర్యవేక్షణ మరియు మొబైల్ యాప్‌ల ద్వారా భక్తులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవే యాలి. ఏ ఘాట్ వద్ద రద్దీ తక్కువగా ఉంది, పార్కింగ్ ఎక్కడ ఖాళీ ఉంది వంటి వివరాలు భక్తుల వేలిముద్రల పై ఉండాలి. కేవలం ప్రభుత్వ చర్యలే కాకుండా, స్థానిక ప్రజలలో మరియు భక్తులలో పర్యావరణ స్పృహ కల్పించడం ద్వారా నదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. స్థానిక యువతను వాలంటీర్లుగా చేర్చుకొని వారికి శిక్షణ ఇచ్చి, సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలి. గతంలో ఎదురైన ఆహార కొరత వంటి సమస్యలు పునరావృతం కాకుండా అన్నదాన సత్రాలను, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేయాలి. ధర్మపురి క్షేత్రం కేవలం ఒక ఆధ్యాత్మిక కేంద్రమే కాదు, అది మన తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల ప్రతిబింబం.

గోదావరి మాత సాక్షిగా వెలసిన ఈ హరిహర క్షేత్రం (శివ కేశవుల నిలయం) అభివృద్ధి చెందితే అది ఈ ప్రాంత ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతమిస్తుంది. రానున్న పుష్కరాలను ఒక సవాలుగా కాకుండా, ఈ పుణ్యక్షేత్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే అరుదైన అవకాశంగా మలచుకోవాలి. యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేసి, ప్రభుత్వం నిధులను సకాలంలో విడుదల చేస్తే ధర్మపురి దేశంలోని అత్యున్నత ఆదర్శ పుణ్యక్షేత్రాలలో ఒకటిగా విరాజిల్లడం ఖాయం. భక్తుల కష్టాలు తీర్చి, వారికి మన శ్యాంతిని ప్రసాదించే దివ్య క్షేత్రంగా ధర్మపురిని మార్చడమే ఈ నాటి తక్షణ కర్తవ్యం. అప్పుడే ధర్మపురి నరసింహుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ సంపూర్ణంగా లభిస్తాయి. ఆ దిశగా అడుగులు వేయడా నికి ఇదే సరైన సమయం.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...**
**9440595494**

# సంప్రదాయ రీతిలో హనుమజ్జయంతి వేడుకలు





తెలంగాణ లోని ప్రాచీన పుణ్య క్షేత్రాల లో నొకటియై, పవిత్ర గోదావరీ నదీ తీరాన వెలసి, పలు దేవాలయాల సముదాయంతో అలరారుతున్న పుణ్య తీర్థమైన ధర్మపురి క్షేత్రంలో గురు వారం హనుమజ్జయంతి వేడుకలు సంప్రదాయ రీతిలో జరిగాయి. అంజనీ పుత్రుడైన మారుతి శరణు ఘోషలు, జయజయ ధ్వనాలు, భగవన్నామ స్మరణలు, భక్తి సంగీతాలు, వేద మంత్రాలతో సనాతన క్షేత్రంలో భక్తి పార వశ్యం పొంగి పొర్లింది. ఉదయా త్పూర్వం ప్రత్యేకించి హన్మాన్ దీక్షాపరులు పవిత్ర గోదావ రిలో మంగళ స్నానాలను ఆచరిం చి, నదీతీరాన గోదావరీ భద్రానదీ సంగమ స్థానాన వెలసిన దక్షిణాభిముఖుడైన భ క్తాంజనేయ స్వామిని దర్శించు కున్నారు. చారిత్రిక, పౌరాణిక నేపథ్యాన్ని కలిగిన ఈ ఆలయంలో హనుమజ్జ యంతి సంద ర్భం గా ఉదయం ఆరు గంటలనుండి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, మన్యుసూక్త సంపుటి, సుందరాకాండ పారాయణాది ప్రత్యేక పూజలను అనువం శిక అర్చకులు మధ్వాచారి రాంకిషన్ ఆద్వర్యంలో చిరంజీ వి సాంప్రదాయ వేదోక్త రీతిలో నిర్వహించారు. శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాంతర్గత ఆంజనేయస్వామి ఆలయంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, ఆధ్వర్యంలో, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, సంపత్ కుమార్, సంతోష్ శర్మ, రాజగోపాల్ శర్మ స్థానిక వేదపండితులు, అర్చకులు వొద్దిపర్తి నరసింహ మూర్తి , కళ్యాణ్ కుమార్ , కార్తీక్ ,నంబి అరుణ్ కుమార్, సూపరిం టెండెంట్ కిరణ్ కుమా ర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. అలాగే చింతామణి చెరువు కట్ట సమీపాన అంజన్న సన్నిధిలో వేదవిదులు...కలశ గణపతి పూజ, పుణ్యాహ వాచనం, పురుష సూక్త, షోడశో పచార పూజలు, రుద్రా భిషేకం, మన్యు సూక్త, పురుషసూక్త, లక్ష్మీసూక్త పంచోపనిషత్ యుక్త అభి షేకాలు, అష్టోత్తరశతి నామార్చనలు, సుందరాకాండ పారాయణాలు, సప్తహార తులు, మంత్రపుష్పాది కార్యక్రమాలను నిర్వహించారు. ఉపవాస దీక్షాదక్షులైన హన్మాన్ భక్తులు దేవస్థానంలో దర్శనాలు చేసుకుని, ప్రసాదాలనుకొని, పరమాన్నాలుగా గ్రహించారు. రామ మందిరంలో తాడూరి రఘునాథ్ శర్మ,, బాల కిష్టయ్య శర్మ, బలరాం శర్మ సాంప్రదాయ పూజనొనరించారు. అన్న పూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛమైన త్రాగు నీటి సరఫరా చేశారు. గడ్డ హనుమాన్ దేవాలయ సమీపాన్ ఇందా రపు రామయ్య, వేణుగోపాల్ మార్గదర్శకత్వంలో భోజనాలు ఏర్పాటు చేశారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# కొండగట్టులో పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**హనుమాన్ జయంతి వేళ**
**జగిత్యాల ఎస్పీ ఆకస్మిక పర్యటన**

**జగిత్యాల:** హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అర్ధరాత్రి ఆకస్మికంగా పర్యటించి భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర సేవలను సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం జరిగేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులకు సూచించారు. రాత్రి వేళల్లో ప్రత్యేక బందోబస్తు కొనసాగించాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం పోలీస్, రెవెన్యూ, వైద్య శాఖల ఆధ్వర్యంలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి తాగునీరు, ప్రథమ చికిత్స, మార్గదర్శక సేవలు అందిస్తున్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం భక్తుల బ్యాగులు, జెండాలపై రేడియం స్టిక్కర్లు అమర్చి అవగాహన కల్పిస్తున్నట్లు ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు






# ప్రతి ఒక్కరి కంటా వెలుగు నిండాలి

భారత దేశంలో ఏటా ఏప్రిల్ 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహించబడే అంధత్వ నివారణ వారోత్సవాలు, దేశ ప్రజలందరి దృష్టిని ఒక ముఖ్యమైన ప్రజా ఆరోగ్య సమస్య వైపు మరల్చే ప్రయత్నం. అంధత్వం యొక్క తీవ్రతను, దాని నివారణకు గల మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశం. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ), ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్నెస్ (×ఖ్రాదీ), మరియు నేషనల్ సొసైటీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ (చీఖ్రాదీ) వంటి అంతర్జాతీయ మరియు జాతీయ సంస్థలు ఈ కార్యక్రమాలను సమన్వయపరుస్తూ, అంధత్వ రహిత సమాజం కోసం కృషి చేస్తున్నాయి.

ప్రపంచ వ్యాప్తంగా చూస్తే దాదాపు 2.2 బిలియన్ మంది ప్రజలు ఏదో ఒక రూపంలో కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. వీరిలో చాలా మందికి సరైన సమయంలో చికిత్స అందిస్తే నయం చేయగల సమస్యలే ఉండటం గమనార్హం. కానీ, సరైన అవగాహన లేకపోవడం, వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వంటి కారణాల వల్ల ఈ సమస్యలు ముదిరి అంధత్వానికి దారితీస్తున్నాయి. భారతదేశంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. దాదాపు 43 మిలియన్ మంది దృష్టి లోపంతో బాధపడుతుండగా, వీరిలో 90% మందికి నివారించ దగిన సమస్యలే ఉండటం విచారకరం.

అంధత్వ నివారణ వారోత్సవాలు కేవలం ఒక లాంఛనప్రాయ కార్యక్రమం కాదు. ఇది ప్రజల్లో కంటి ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెంచడానికి ఒక గొప్ప అవకాశం. సకాలంలో కంటి పరీక్షలు చేయించుకోవడం యొక్క ప్రాముఖ్యతను, కళ్లను సురక్షితంగా ఉంచుకోవాల్సిన అలవాట్లను ఈ వారం సందర్భంగా విస్తృతంగా ప్రచారం చేస్తారు. దేశవ్యాప్తంగా ఉచిత కంటి పరీక్షల శిబిరాలు ఏర్పాటు చేయడం, కంటి ఆరోగ్యంపై అవగాహన సదస్సులు నిర్వహించడం, ప్రజల్లో చైతన్యం నింపే ర్యాలీలు చేపట్టడం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. అంతేకాకుండా, ప్రజారోగ్య ప్రదర్శనల ద్వారా అంధత్వ నివారణ మరియు చికిత్సా పద్ధతులను, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞాన పరిష్కారాలను పరిచయం చేస్తారు. ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ సంస్థలతో పాటు, చీ+ాలు మరియు ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వామ్యం వహిస్తాయి.


భారత ప్రభుత్వం 1976లోనే జాతీయ అంధత్వ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం ఇది 100% కేంద్ర ప్రభుత్వ నిధులతో కొనసాగుతున్న ఒక ముఖ్యమైన పథకం. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం 2025 నాటికి దేశంలో అంధత్వం యొక్క ప్రాబల్యాన్ని 0.3%కి తగ్గించడం. దీని కోసం ప్రభుత్వం వివిధ రకాల చర్యలు తీసుకుంటోంది. కంటి శస్త్రచికిత్సలు అందుబాటులోకి తేవడం, కంటి వైద్య నిపుణులను తయారు చేయడం, ప్రజల్లో అవగాహన పెంచడం వంటి కార్యక్రమాలు ఈ పథకం కింద కొనసాగుతున్నాయి.

అంధత్వ నివారణ వారోత్సవాలు మనందరికీ ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తున్నాయి. కంటి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా, చిన్న సమస్య వచ్చినప్పుడే వైద్యులను సంప్రదించడం చాలా అవసరం. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా అంధత్వాన్ని నివారించవచ్చు. ఈ వారోత్సవాలు కంటి ఆరోగ్యంపై అవగాహన పెంచడంలోనూ, ప్రతి ఒక్కరికీ స్పష్టమైన చూపును అందించాలనే లక్ష్యాన్ని చేరుకోవడంలోనూ ఒక కీలకమైన పాత్ర పోషిస్తాయి. రేపటి తరం అంధత్వ రహిత భారతదేశంలో జీవించేలా మనవంతు కృషి చేద్దాం. కంటి సమస్యలను ముందుగానే గుర్తించి, సరైన నివారణ చర్యలు తీసుకోవడం ద్వారా మన జీవితాల్లో వెలుగు నింపుకుందాం.



రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# అసమాన యోధుడు జనరల్ మానెక్‌షా




ఆయన యుద్ధ వీరుడు. సాహస సైనికుడు. సమర్థ నాయకుడు. అయిదు యుద్ధాలలో పాల్గొని, తుపాకీ గుళ్ళు శరీరంలో దిగినా, విశ్రమించని పోరాట యోధుడు. పాకిస్తాన్ యుద్ధ విజయ సారథి. ఆయనే ధైర్య సాహసాలకు మారు పేరుగా నిలిచిన భారత సైనికుడు, జాతీయ హీరో ఫీల్డ్ మార్షల్ మానెక్‌షా. అయన పూర్తి పేరు శాం హోర్ముస్‌జీ ఫ్రేంజీ జెమ్‌షెడ్జీ మానెక్ షా (ఏప్రిల్ 3, 1914 ఉ జూన్ 27, 2008). 1971లో పాకిస్తాన్తో యుద్ధంలో భారత్‌కు అతిపెద్ద సైనిక విజయాన్ని సాధించి పెట్టిన ఆయన బంగ్లాదేశ్ ఆవిర్భావానికి అద్యుదయ్యారు.

1914 ఏప్రిల్ 3వ తేదీన అమృతసర్ లోని పార్శీ దంపతులకు మానెక్‌షా జన్మించారు. ఆయన తల్లిదండ్రులు గుజరాత్ రాష్ట్రంలోని వల్సాద్ అనే చిన్న పట్టణం నుంచి అమృతసర్, పంజాబ్ రాష్ట్రంకు వలస వెళ్ళారు. అమృతసర్, నైనిటాల్‌లలో పాఠశాల విద్య పూర్తయ్యాక డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీలో క్యాడెట్‌గా తొలి బ్యాచ్‌లో మానెక్ షా చేరారు. 1934లో ఆయన సైన్యంలో రెండో లెఫ్టినెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. జూన్ 7, 1969 న జనరల్ కుమార మంగళం నుండి 8వ సైనిక దళాల ప్రదానాదికారిగా బాధ్యతలు స్వీకరించి 15, జనవరి 1973 న పదవీ విరమణ చేసారు.

బ్రిటిష్ పాలనా కాలం మొదలుకొని నాలుగు దశాబ్దాల పాటు సైన్యంలో సేవలు అందజేసిన శాం మానెక్‌షా- రెండవ ప్రపంచ యుద్ధంలోను, భారత స్వాతంత్ర్యానంతరం చైనా, పాకిస్థాన్‌లతో జరిగిన మూడు యుద్ధాల సందర్భంగాను ప్రదర్శించిన వ్యూహ చతురత, బుద్ధి కుశలత అమోఘమైనవి. రెండో ప్రపంచ యుద్ధం జరుగు తున్నప్పుడు జపాన్ ఆక్రమిత దళాలను తిప్పి కొట్టేందుకు ఉద్దేశించిన సైనిక విభాగం అధిపతిగా బర్మాలో ఆయన ప్రాణాలొడ్డి పోరాడారు. కడుపులోకి ఏడు గుళ్లు దూసుకుపోయి తీవ్రంగా గాయపడ్డారు. అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించిన సైనికులకు ఇచ్చే అత్యున్నత పతకం 'మిలిటరీ క్రాస్'ను మృతులకు ప్రకటించ రాదన్నది నియమం. మానెక్‌షా బతికి బట్టకట్టక పోవచ్చునని భావించిన నాటి మేజర్ జనరల్ డి.టి.కోవన్, తన 'మిలిటరీ క్రాస్ రిబ్బన్'ను తక్షణం మానెక్‌షాకు ప్రదానం చేశారు. అదృష్టవశాత్తు మృత్యుముఖం లోంచి బయట పడిన మానెక్‌షా, మరోసారి బర్మాలో జపాన్ సైనికులను ఢీకొన్నారు. మళ్ళీ గాయ పడినప్పటికీ వెన్ను చూపలేదు. జపాన్ సైనికులు లొంగిపోయాక, 10 వేల మందికిపైగా యుద్ధ ఖైదీలకు పునరావాసం కల్పించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. 1947లో దేశవిభజన, 1947-48లో జమ్ము కాశ్మీర్‌లో సైనిక చర్యల సందర్భంగా ఆయన తన పోరాటపటిమను మరోమారు లోకానికి చాటి చెప్పారు. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధం ఆయన వ్యూహ నైపుణ్యానికి, దీక్షాదక్షతలకు అద్దం పట్టింది. ఆ యుద్ధంలో పాక్ చిత్తుగా ఓడిపోవడమే కాదు, 45,000 మంది పాక్ సైనికులు, మరో 45,000 మంది పౌరులు యుద్ధ ఖైదీలుగా పట్టుబడ్డారు. తరువాత బంగ్లా ఆవిర్భావానికి దోహద పడిన సిమ్లా అంగీకారం కుదర్చడంలోనూ ఆయనది కీలక భూమికే. ఆయన సమర్థ సారథ్యం దేశసైనిక దళాల్లో సరికొత్త విశ్వాసాన్ని, ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపింది. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం 1973 జనవరిలో మొట్టమొదటి ఫీల్డ్‌మార్షల్‌గా పదోన్నతి కల్పించి, ఆయనను సముచిత రీతిలో గౌరవించింది.

1971 ఆరంభంలో తూర్పు పాకిస్థాన్ నుంచి పెద్దయెత్తున శరణార్థులు భారత్‌లోకి వస్తున్న సమస్యపై ఆ ఏడాది ఏప్రిల్ 27న జరిగిన క్యాబినెట్ సమావేశానికి త్రివిధ దళాధిపతుల కమిటీ అధ్యక్షుడిగా ఉన్న మానెక్‌షానూ ఆహ్వానించారు. ఈ సమస్యని పరిష్కరించడానికి తక్షణం సైనికులని పంపాలన్న ప్రధానమంత్రి ఇందిరాగాంధీ నిర్ణయాన్ని వాతావరణం అనుకూలంగా లేదన్న కారణముతో ఒప్పుకోకుండా, వెంటనే యుద్ధానికి దిగక తప్పదంటే మానసిక లేదా శారీరక అనారోగ్య కారణాలపై రాజీనామా చేయడానికి తాను సిద్ధమే అనడం ద్వారా తన నాయకత్వ లక్షణాలని చాటిన ఈయన, తన సమర్థ వాదనతో క్యాబినెట్‌ను ఒప్పించి 1971 డిసెంబరులో, అన్ని విధాలా సానుకూల పరిస్థితుల్ని చూసుకొని పాక్‌పై పూర్తిస్థాయి యుద్ధాన్ని ప్రారంభించి, అద్భుత విజయం సాధించి చూపి తన నిర్ణయం ఎంత సరియినదో నిరూపించి వ్యూహ కర్తగా ఆయన చతురతను చాటిచెప్పిన వైనం అద్వితీయం.

మీ యుద్ధ విమానాలు నాశనం చేశాం, మిమ్మల్నందరిని మా సైనికులు చుట్టూ ముట్టి వున్నారు. లొంగిపోక పోతే నిర్దాక్ష్యంగా చంపేస్తాం అంటూ పాకిస్తాను సైనికులని కఠినంగా హెచ్చరించి శత్రువులని లొంగదీసుకున్న గొప్ప తనం ఆయనకే సొంతం.


శాం మానెక్‌షా గొప్ప వక్త కూడా. ముక్కు సూటిగా నిర్మొహమాటంగా మాట్లాడే వ్యక్తి. భారత సమాజాన్ని నాయకత్వ కొరతే పట్టి పీడిస్తోందంటూ ఒక సందర్భంలో ధైర్యంగా దాపరికం లేకుండా చెప్పారు. అన్ని రంగాల్లో నాయకత్వ కొరతే దేశంలోని అస్తవ్యస్త పరిస్థితులకు కారణమని స్పష్టం చేశారు. వృత్తిపరమైన సామర్థ్యం, విజ్ఞానం, నిజాయతీ, నిష్పాక్షికత, ధైర్యం, విశ్వసనీయత, ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిబద్ధత - ఇవీ నాయకుడికి ఉండాల్సిన లక్షణాలని వివరించి, లక్షలమంది సైనికులకు, సైనికులుగా చేరాలనుకున్న వారికే కాకుండా సామాన్యులకి కూడా స్ఫూర్తిగా నిలిచారు.

భారత్‌కు ఎన్నో విజయాలను అందించిన యుద్ధ సేనాని మానెక్ షా జూన్ 26, 2008 గురువారం అర్థరాత్రి 94ఏళ్ల వయసులో మృతి చెందారు.

రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

# సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న

**బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగలాయి దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు.**



ఔరంగజేబు చక్రవర్తిని ఎదురించింది ఒక్క మరాఠా వీరులు మాత్రమే అన్నట్టు ఇవాళ సోషల్ మీడియా ఊగిపోతోంది. ఐరనీ ఏంటంటే, తెలంగాణ వాళ్లు కూడా దాన్నే నిజం అనుకుంటున్నారు. కానీ మహాత్మా పూలే కంటే ముందే గోల్కొండ గడ్డపై సామాజిక న్యాయాన్ని అమలుచేసిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ది కూడా అజేయమైన చరిత్ర అన్న సంగతి చాలా మందికి తెలియదు. శివాజీ, సంభాజీల తరహాలోనే మొఘల్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన పాపన్న గౌడ్, వరంగల్ జిల్లా ఖిలాషాపూర్ లో 1650 ఆగస్టు 18న జన్మించారు.

జమీందార్ల, జాగీర్దార్ల అరాచకాలకు వ్యతిరేకంగా మొదలైన పాపన్న గౌడ్ తిరుగుబాటు గొల్లకొండ కోటను గెలిచేదాకా ఆగలేదు. చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాండ్లు, దూదేకుల పీర్ మహ్మద్, కొత్వాల్ మీర్ సాహెబ్ వంటి బహుజన వీరులతో గెరిల్లా సైన్యాన్ని తయారుచేసిన పాపన్న, అగ్రకుల భూస్వాములు, వ్యాపారుల గడీలపై, కోటలపై దాడి చేసి సంపదను బహుజన పేదలకు పంచారు. గడీల్లో బందీలుగా మగ్గుతున్న అణగారిన కులాల ప్రజలను విడిపించి, ఖిలాషాపూర్ లో పటిష్టమైన కోటను నిర్మించారు.

పన్నెండు మందితో ప్రారంభమైన పాపన్న సైన్యం పన్నెండు వేలకు చేరింది. చిన్న చిన్న సంస్థానాలను గెలిచి రాజ్యాన్ని విస్తరిస్తూనే, మర ఫిరంగుల నుంచి అశ్వబలం వరకు ఒక రాజ్యానికి ఉండవలసిన అన్ని రకాల సైనిక సంపత్తిని సమకూర్చుకున్నారు. మొఘల్ సామ్రాజ్యానికి కీలకమైన దక్కన్ ప్రాంతంలో పాపన్న చేస్తున్న తిరుగుబాటు చక్రవర్తి ఔరంగజేబును చికాకు పరిచింది. అందుకే తన సేనాని రుస్తుంఖాన్ ను 1706లో పాపన్న మీదికి పంపగా, గెరిల్లా యుద్ధ తంత్రంలో ఆరితేరిన పాపన్న సైన్యం ముందు మొఘల్ ఆర్మీ నిలవలేకపోయింది.

1707లో ఔరంగజేబు చనిపోయిన తర్వాత మొఘల్ సింహాసనాన్ని బహదూర్ షా అధిష్టించగా, అతని తమ్ముడైన బీజాపూర్ సుల్తాన్ మహ్మద్ కామ్ బక్ష్ తిరుగుబాటు చేశాడు. ఆ గందరగోళ సమయంలో మచిలీపట్నంలోని డచ్, ఇంగ్లీష్ వ్యాపారుల నుంచి ఆయుధాలు కొన్న పాపన్న, వేలాది సైన్యంతో వరంగల్ కోటను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం భువనగిరి ఖిల్లాపై బహుజన జెండాను ఎగురవేశారు. పాపన్న పరాక్రమాన్ని గుర్తించిన బహదూర్ షా ఆయనకు స్నేహ హస్తం అందించగా, పాపన్న తన రాజనీతితో గోల్కొండ కోటకు రాజు కావాలనే షరతు పెట్టి దాన్ని సాధించారు.

కేవలం యుద్ధవీరుడిగానే కాక, పరిపాలనలోనూ ఎన్నో సంస్కరణలు తెచ్చారు పాపన్న. కులవృత్తులను ప్రోత్సహించి, వేలాది ఎకరాల్లో తాటి, ఈత చెట్లను నాటించి స్వయం సమృద్ధికి బాటలు వేశారు. అయితే ఒక సామాన్య బహుజన బిడ్డ గోల్కొండకు రాజు కావడాన్ని జీర్ణించుకోలేని కులవాదులు బహదూర్ షాను రెచ్చగొట్టారు. 1709లో తాడికొండలో జరిగిన భీకర యుద్ధంలో పాపన్న ఓడిపోయారు. హుస్నాబాద్ లో అజ్ఞాతంలో ఉన్న ఆయన ఆచూకీని ఒక ద్రోహి ద్వారా తెలుసుకున్న మొఘల్ సైన్యం, ఆ వీరుని తలను నరికి బహదూర్ షాకు బహుమతిగా పంపి, మొండాన్ని గోల్కొండ కోట గుమ్మానికి వేలాడదీసింది.

మొఘల్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన శివాజీని కులాలకు అతీతంగా గౌరవించుకుంటున్నట్టే, పాపన్న గౌడ్ ను కూడా ఒక కులానికో, వర్గానికో పరిమితం చేయకుండా ఒక గొప్ప సామాజిక విప్లవకారుడిగా గుర్తించాలి. మన వాళ్లు ఆయనను విస్మరించినా, లండన్ లోని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ పాపన్న చరిత్రపై అధ్యయనం చేసి, "ది న్యూ కేంబ్రిడ్జ్ హిస్టరీ ఆఫ్ ఇండియా" వంటి పుస్తకాలలో ఆయన ఫోటోతో సహా వివరాలను ప్రచురించడం మనందరికీ గర్వకారణం. బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాడిన ఆ వీరుని ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి...

# నిరంకుశ పాలనపై పోరాడిన ధీశాలి.. సర్వాయి

- అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక
- ఘనంగా వర్ధంతి వేడుకలు.. నివాళులర్పించిన అదనపు కలెక్టర్ రాజేశ్వర్
- ఆయన ఆశయ సాధనే ప్రభుత్వ లక్ష్యం



**అదిలాబాద్, ఏప్రిల్ 2 :**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం అదిలాబాద్ జిల్లా కేంద్రంలో నివాళులర్పించారు. బస్టాండ్ సమీపంలోని ఆయన విగ్రహానికి, చిత్రపటానికి అదనపు కలెక్టర్ రాజేశ్వర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగంతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. 18వ శతాబ్దంలోనే నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహా సామాజిక విప్లవకారుడు సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడని గుర్తు చేశారు. ఆయన ఏ ఒక్క వర్గానికో పరిమితమైన వారు కాదని, అన్ని వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా సాగిన ఆయన ఆదర్శాలు నేటి తరానికి దిశానిర్దేశం చేస్తాయని రాజేశ్వర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాలకు అనుగుణంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆయన చరిత్రను యువతకు పరిచయం చేసేందుకు జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, బీసీ అభివృద్ధి అధికారి దరావత్ సోనియా, జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో సమాజంలో సమతుల్యత సాధించాలని వక్తలు ఆకాంక్షించారు.




# మహమ్మాయి ఆలయంలో ప్రభుత్వ విప్ పూజలు

- చిన్నకల్వల బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే విజయరమణారావు
- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన సత్కారం

**పెద్దపల్లి, ఏప్రిల్ 2 :**

సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో వెలసిన శ్రీ మహమ్మాయి దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు గురువారం ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు విజయరమణారావును శాలువాతో ఘనంగా సత్కరించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ చైర్మన్ పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.




# సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

- గ్రామసభలతోనే సంక్షేమ పథకాల అమలు
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు వెల్లడి

**మెదక్, ఏప్రిల్ 2 :**

ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందించడంతో పాటు వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. గురువారం మెదక్ పట్టణంలోని 16, 17 వార్డులతో పాటు ముత్తాయి కోట, హవేలీ ఘనపూర్ మండలాల్లో నిర్వహించిన వార్డు, గ్రామసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ సభలు ప్రారంభమయ్యాయని వెల్లడించారు.

## అర్హులందరికీ పథకాల లబ్ధి

ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఉదయం అల్పాహారం, రైతులకు సన్నబియ్యంపై 500 రూపాయల బోనస్, దివ్యాంగులకు బ్యాటరీ సైకిళ్ల పంపిణీ వంటి నూతన కార్యక్రమాలను ఈ సందర్భంగా వివరించారు. పట్టణాలు, గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని రోహిత్ రావు తెలిపారు. మార్చి 6 నుంచి ప్రారంభమైన ఈ ప్రణాళికలో భాగంగా పరిశుభ్రత, పాత ఫైళ్ల క్లియరెన్స్ పనులు విజయవంతంగా పూర్తయ్యాయని చెప్పారు. అంతకుముందు సర్పంచులు, అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ నరేష్, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల ముంగిటకే 'ప్రజా పాలన'

**గోల్కొండ వీధిలో వార్డు సభలు**

**ప్రజా సమస్యలపై అధికారులకు వినతులు**



**మెదక్, ఏప్రిల్ 2 ):**

మెదక్ పట్టణంలోని గోల్కొండ వీధి 25, 27 వార్డుల్లో మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో గురువారం 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' వార్డు సభలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' గీతాలాపనతో ఈ సభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వార్డుల్లోని సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు అధికారులు ప్రజల వద్దకు చేరుకున్నారు.

## వెల్లువెత్తిన దరఖాస్తులు

వార్డు సభలకు పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు, యువత, వృద్ధులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆసరా పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, నివేశ స్థలాల కేటాయింపు, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం, రాజీవ్ వికాస్ యోజన వంటి వివిధ అంశాలపై లిఖితపూర్వకంగా దరఖాస్తులు అందజేశారు. స్పందించిన అధికారులు త్వరలోనే మున్సిపల్ సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులను ఎంపిక చేస్తాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డు కౌన్సిలర్ అస్తర్గల్ల పల్లె రాణి-బాల్రాజ్, 25వ వార్డు కౌన్సిలర్ కాజా సోహెల్, కాంగ్రెస్ వార్డు ఇంచార్జ్ మైసన్ అబ్దుల్లా, ప్రోగ్రామ్ ఇంచార్జి నివేద పాల్గొన్నారు. అలాగే మాజీ కౌన్సిలర్ మధు, విద్యార్థి నాయకులు కిరణ్, నవీన్, ఈశ్వర్, నాయకులు అరవింద్, సిద్దిరాములు, అంగన్వాడీ టీచర్ మంజుల, ఆశావర్కర్ ప్రేమలత, రేషన్ డీలర్ ప్రసాద్ సహా ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# మెదక్ లో హనుమాన్ విజయోత్సవ ర్యాలీ

**అభయాంజనేయ ఆలయం నుంచి రామాలయం వరకు శోభాయాత్ర**

**భారీగా తరలివచ్చిన భక్తులు.. పోలీసుల గట్టి బందోబస్తు**

**మెదక్, ఏప్రిల్ 2 :**

మెదక్ పట్టణంలో బుధవారం సాయంత్రం హిందూ సంఘాల ఆధ్వర్యంలో హనుమాన్ విజయోత్సవ ర్యాలీ అంగరంగ వైభవంగా జరిగింది. పట్టణంలోని అభయాంజనేయ స్వామి ఆలయం నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్రలో హిందూ సంఘాల నాయకులు, భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల భజనలు, జై శ్రీరామ్ నినాదాలతో పట్టణ వీధులన్నీ మారుమోగాయి. ముఖ్య వీధుల గుండా సాగిన ఈ యాత్ర బస్ డిపో మీదుగా రామాలయం చేరుకోవడంతో ముగిసింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో పట్టణ ప్రముఖులు, అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. పట్టణ వీధులన్నీ భక్తిభావంతో కేసరి వర్ణ శోభతో కళకళలాడాయి.



# ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకోవాలి

**రాంపూర్ గ్రామసభలో తాసిల్దార్ శ్రీనివాస్ చారి పిలుపు**

**భూ సమస్యల పరిష్కారానికి పక్కా హామీ**



**కొల్చారం, ఏప్రిల్ 2 :** ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం పేదలకు చేరాలన్నదే అధికారుల లక్ష్యమని తాసిల్దార్ శ్రీనివాస్ చారి అన్నారు. గురువారం కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో మంజూరైన 13 ఇందిరమ్మ ఇళ్లలో ఇప్పటికే రెండు పూర్తి అయ్యాయని, మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. లబ్ధిదారులు త్వరగా పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు.


## వెల్లువెత్తిన సమస్యలు

గ్రామసభలో ప్రజలు తమ గోడును అధికారుల ముందు వెళ్లబోసుకున్నారు. మిషన్ భగీరథ నీరు అందక తాగునీటి కోసం అవస్థలు పడుతున్నామని వాపోయారు. సుమారు 100 మంది రైతులకు చెందిన అసైన్డ్ భూములను పార్ట్-బి లో పెట్టడం వల్ల పట్టాదారు పాసుబుక్కులు అందడం లేదని, పెట్టుబడి సాయం నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తాసిల్దార్ సానుకూలంగా స్పందిస్తూ భూ సమస్యలను వెంటనే పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. తాగునీటి కష్టాలను కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్, ఉప సర్పంచ్ శ్రీశైలం, నాయకులు పోచయ్య, గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి విట్టల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్యాబోధన**

**కూలిపోయే దశలో పశువైద్యశాల భవనం**



**కొల్చారం, ఏప్రిల్ 2 :**

ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని మండల ప్రత్యేక అధికారి, జిల్లా విద్యాశాఖాధికారి విజయ తెలిపారు. గురువారం రాంపూర్ గ్రామంలో నిర్వహించిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు బదులుకు పంపకుండా సకల వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని హితవు పలికారు. కొల్చారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తూ ఉన్నత స్థితిలో ఉన్నారని ఆమె పేర్కొన్నారు.

## వెల్లువెత్తిన గ్రామ సమస్యలు

అనంతరం గ్రామంలోని సమస్యలపై సర్పంచ్ సంగమేశ్వరుని అడిగి తెలుసుకున్నారు. మురికి కాలువలు, తాగునీటి ఎద్దడి, వీధి దీపాల సమస్యలతో పాటు పాఠశాలల్లో ఎదురవుతున్న ఇబ్బందులను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గ్రామంలోని ప్రభుత్వ పశువైద్యశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరిందని.. ఏ క్షణంలో కూలుతుందో తెలియక సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం, నాయకులు పోచయ్య, గోవర్ధన్ రెడ్డి, నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ బాలరాజ్, వార్డు సభ్యులు, నాయకులు గురు ప్రసాద్, ప్రసాద్ పాల్గొన్నారు.

# ధీశాలి పాపన్న గౌడ్ కు ఘన నివాళి

**రామాయంపేటలో విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే రోహిత్ రావు**

**అణగారిన వర్గాల ఆత్మగౌరవ పోరాటాలకు ఆయనే స్ఫూర్తి**



**మెదక్, ఏప్రిల్ 2 :** తెలంగాణ గడ్డపై వెలసిన తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం రామాయంపేటలో నివాళులర్పించారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పట్టణంలోని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన జీవితం పోరాటాలకు నిరంతర ప్రేరణ అని పేర్కొన్నారు. మహనీయుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పల్లెల ప్రగతియే ప్రభుత్వ ధ్యేయం

**పెద్ద ఎక్లరా గ్రామసభలో సర్పంచ్ మహేష్ వెల్లడి**

**ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు**



**మద్నూర్, ఏప్రిల్ 02 :**

గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పెద్ద ఎక్లరా గ్రామ సర్పంచ్ సోమవార్ మహేష్, ఉప సర్పంచ్ ముంగ్డే వార్ సంగ్రామ్ పటేల్ తెలిపారు. గురువారం మద్నూర్ మండలంలోని పెద్ద ఎక్లరా గ్రామంలో సర్పంచ్, ఉప సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాలు బాగుపడినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పల్లెల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని కొనియాడారు.

**అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం**

ప్రజాపాలన – ప్రగతి నివేదనలో భాగంగా ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని సర్పంచ్ స్పష్టం చేశారు. ఎన్నికల హామీలను ప్రణాళికాబద్ధంగా నెరవేరుస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఉచిత విద్యుత్, రుణమాఫీ వంటి పథకాలు పేదలకు భరోసానిస్తున్నాయని వివరించారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరుస్తామని, ముఖ్యంగా తాగునీటి సమస్యను పరిష్కరించి స్వచ్ఛమైన జలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. శుభకార్యాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆలూర్ లో అంజన్న నామస్మరణ

**వాగు గడ్డ జంబి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు**

**భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర.. భారీగా అన్నదానం**



**ఆర్మూర్, ఏప్రిల్ 2 :**

నియోజకవర్గంలోని ఆలూర్ పట్టణ కేంద్రంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. ఆధ్యాత్మిక ఉత్సాహంతో ఊరంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. స్థానిక వాగు గడ్డ జంబి హనుమాన్ ఆలయంలో వేకువజాము నుండే భక్తుల రద్దీ నెలకొంది. అర్చకులు స్వామివారికి అభిషేకాలు, సింధూర అలంకరణలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ దీక్షలో ఉన్న అంజన్న స్వాములు సామూహికంగా హనుమాన్ చాలీసా, దండక పారాయణం చేశారు.

**మారుమోగిన జై శ్రీరామ్ నినాదాలు**

పూజా కార్యక్రమాల అనంతరం పట్టణ వీధుల్లో నిర్వహించిన భారీ శోభాయాత్ర భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తి గీతాల నడుమ యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. "జై శ్రీరామ్" నినాదాలతో పురవీధులన్నీ మారుమోగాయి. ఈ వేడుకల్లో భాగంగా భక్తులందరికీ భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ అధ్యక్షులు మగ్గిడి సూర్య మాట్లాడుతూ.. గ్రామస్తుల సహకారంతో ప్రతి ఏటా హనుమాన్ జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా భక్తులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

**అంజన్న సన్నిధిలో మోతుకు దుర్గాప్రసాద్ దంపతులు**



**తూప్రాన్, ఏప్రిల్ 2 :**

హనుమాన్ జయంతిని పురస్కరించుకుని తూప్రాన్ చెరువు కట్టపై స్వయంభువుగా వెలసిన శ్రీ వీరహనుమాన్ ఆలయంలో ఉత్సవాలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకల్లో 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మోతుకు దుర్గాప్రసాద్, మానస దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమం, సామూహిక సత్యనారాయణ వ్రత కార్యక్రమాల్లో వారు స్వయంగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. వారితో పాటు కుటుంబ సభ్యులు ప్రవీణ్-జ్యోతి, ప్రశాంత్-స్వాతి అంజన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి గురుస్వామి ఆత్రేయశర్మ దుర్గాప్రసాద్ దంపతులను ఆశీర్వదించారు. అనంతరం తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్, 16వ వార్డు కౌన్సిలర్ బొడ్డు జ్యోత్స్న వేణు సహా బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులను దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. యువజన నాయకుడైన దుర్గాప్రసాద్ రాజకీయ, సామాజిక రంగాల్లో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని పలువురు నేతలు ఆకాంక్షించారు.


# ఈస్టర్‌కు ఏవీ ఏర్పాట్లు?

**వారం క్రితం మొరపెట్టుకున్నా పట్టించుకోని వైనం**

## డీసీ శశిరేఖ తీరుపై భక్తుల ఆగ్రహం

**కనీస వసతులు కరవవడంతో పండుగ పాట్లు**

**కార్యాలయం ఎదుట ధర్నాకు క్రైస్తవ సంఘాల హెచ్చరిక**





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 2 :**

క్రైస్తవులు అత్యంత పవిత్రంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగలలో ఈస్టర్ ఒకటి. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలకు సమప్రాధాన్యం ఇస్తూ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ సకల సౌకర్యాలు కల్పిస్తోంది. అత్యంత హైటెక్ ప్రాంతంగా పేరుగాంచిన శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హఫీజ్‌పేట్ డివిజన్‌లో మాత్రం పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయి. పండుగ రోజు రానే వచ్చినా మియాపూర్ సర్కిల్ అధికారులు కనీస మౌలిక వసతులు కల్పించకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికారుల నిర్లక్ష్య వైఖరి సర్వత్రా విమర్శలకు తావిస్తోంది.

**ఉదాసీనతతో ప్రభుత్వానికి చెడ్డపేరు**

ప్రభుత్వం ఒకవైపు సబ్బండ వర్ణాల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంటే.. క్షేత్రస్థాయిలోని కొంతమంది అధికారుల తీరు ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా తయారైంది. ఈస్టర్ పండుగ వేళ కనీస వసతులు కల్పించాలని కోరుతూ వారం రోజుల కిందటే అనగా గత నెల ఇరవై మూడవ తేదీన జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మియాపూర్ సర్కిల్ డీసీ శశిరేఖకు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. పండుగకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని మహాప్రభో అని మొరపెట్టుకున్నా అధికారుల్లో కనీస చలనం లేదు. కిందిస్థాయి సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడంలో సమన్వయ



"Blessed is every one that feareth the Lord. That walketh in his way" Psamls 128:1

**CHRISTIAN YOUTH ASSOCIATION**

Regd. No. 42 / 2013

Off : # 2-52/A, Youth Colony, Sai Nagar, Old Hafeezpet, Miyapur, Hyderabad - 500 049.

E-mail : sbsudesh102@gmail.com 9966096102, 9154325804

Advisors : M. Shanth Kumar, B. Balraj, B. Salman, K. Sudhakar
President : S. SUDESH KUMAR Cell : 9966096102
Vice President : B. Umakanth Cell : 9154325804
General Secretary : K. Vijay Kumar Cell : 9059629413
H. Vijay Kumar Cell : 8309408138
Treasurer : S. Manohar Cell : 9700650407
Joint Secretary : G. Jhon Cell : 9177802347
S. Daveed Cell : 9676299087
M. Ravi Cell : 9381124755
Executive Members : K. Ashok, M. Raju, B. Sandeep, S. Yohan, B. Ramu, M. Srinu, B. Manohar, M. Dilip, Sanju, Durgesh, M. Benjumen, M. Rajesh, B. Lokesh, M. Mahesh, B. Srinu, B. Raju, Srikanth, Amruth, Ravi, Yohan, Palguna, S. Prakash, Manoj, Wilson, Shivaraj, Sunil, Prabhakar, Kiran, Vinod, Abraham, Ravi, Jems, Dilip, B. Roshan

Ref : Date : 23/03/26

గౌరవనీయులైన
శ్రీ డిప్యూటీ కమిషనర్ గారికి
మియాపూర్ సర్కిల్ – 48

విషయం: ఈస్టర్ పండుగ సందర్భంగా క్రిస్టియన్ గ్రేవ్‌యార్డ్ వద్ద సదుపాయాలు కల్పించవలసినది వినతి.

మేడమ్ / సార్ గారికి,

మేము హఫీజ్‌పేట్ ప్రాంతంలోని సాయి నగర్, యూత్ కాలనీకి చెందిన క్రిస్టియన్ కుటుంబ సభ్యులము. 05-04-2026 ఆదివారం రోజున ఈస్టర్ పండుగ సందర్భంగా హఫీజ్‌పేట్‌లో ఉన్న క్రిస్టియన్ గ్రేవ్‌యార్డ్ (ల్యాండ్‌మార్క్: సాయిరామ్ టవర్స్, ఇండియన్ పెట్రోల్ పంప్ దగ్గర వద్ద) 05/04/2026 రోజు న ఉదయం 6:00 గంటలకు క్రిస్టియన్ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరుగుతుంది.

కావున ఆ రోజు కార్యక్రమం సజావుగా జరగడానికి క్రింది సదుపాయాలు కల్పించవలసిందిగా వినమ్రంగా మనవి చేసుకుంటున్నాము:

1. గ్రేవ్‌యార్డ్ ప్రాంగణాన్ని శుభ్రపరచడం
2. షైడ్ టెంట్ ఏర్పాటు చేయడం
3. కింద కార్పెట్ ఏర్పాటు చేయడం
4. లైట్స్ ఏర్పాటు చేయడం
5. తాగునీటి (వాటర్) సదుపాయం కల్పించడం

మీరు ఈ విషయాన్ని దయచేసి పరిగణలోకి తీసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రార్థిస్తున్నాము.

ధన్యవాదములతో

Received on 23/03/26 Inward Section Clerk Miyapur, Circle-48 SLP Zone, CMC

ఇట్లు
క్రిస్టియన్ యూత్ ప్రెసిడెంట్ &
సాయి నగర్ క్రిస్టియన్ కుటుంబ సభ్యులు
హఫీజ్‌పేట్, మియాపూర్

లోపం జరిగిందో లేక ఉన్నతాధికారులకే చిత్తశుద్ధి కరువైందో తెలియదు కానీ.. పండుగ రోజున కూడా భక్తులు అరకొర వసతుల మధ్యే వేడుకలు జరుపుకోవాల్సిన దుస్థితి నెలకొంది. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై క్రైస్తవ సంఘాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి.

**ఆందోళనకు దిగుతామని హెచ్చరిక**

పండుగ నాటికి కూడా సంబంధిత అధికారులు స్పందించకపోవడం దారుణమని హఫీజ్‌పేట్ క్రిస్టియన్ యూత్ ప్రెసిడెంట్ సుదేష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కనీస ఏర్పాట్లు చేయకపోవడం వల్ల పండుగ ఎలా జరుపుకోవాలని ఆయన అధికారులను నిలదీశారు. తక్షణమే స్పందించి ఈస్టర్ వేడుకలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. అధికారుల ఉదాసీనత ఇలాగే కొనసాగితే హఫీజ్‌పేట్ కాలనీ ప్రజలతో కలిసి మియాపూర్ డీసీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నాకు దిగుతామని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు. పండుగ పూట భక్తులను ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారుల తీరుపై ఉన్నతాధికారులు సైతం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**మియాపూర్ డీసీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నాచేస్తాం..**

ఈస్టర్ పండుగ నేపథ్యంలో గత నెల 23/03/2026 తేదీన ప్రజావాణి కార్యక్రమంలో మియాపూర్ డీసీ శశిరేఖ కు ఈస్టర్ పండుగకు ఏర్పాట్లను చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించాము. అయితే నేడే పండుగ ఉన్నా ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. నేడే ఈస్టర్ పండుగ నేపథ్యంలో మా వెంటనే ఏర్పాట్లు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నాము. లేనియెడల, హాఫిజ్‌పేట్ కాలనీ ప్రజలతో కలిసి మియాపూర్ డీసీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాము.

– సుదేష్ కుమార్
హాఫిజ్‌పేట్ క్రిస్టియన్ యూత్ ప్రెసిడెంట్



# ఎమ్మెల్యే సహకారంతో పెద్దపల్లి పట్టణాభివృద్ధి

**12వ వార్డు సభలో కౌన్సిలర్ దొడ్డుపల్లి జగదీశ్ వెల్లడి**

**సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రానికే ఆదర్శం**

**పెద్దపల్లి, ఏప్రిల్ 2 :**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా గురువారం పట్టణంలోని 12వ వార్డులో వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దొడ్డుపల్లి జగదీశ్ మాట్లాడుతూ.. శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు సహకారంతో పెద్దపల్లి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని ఆయన పేర్కొన్నారు.

**అత్యాధునిక వసతులతో అభివృద్ధి**

పట్టణంలోని ఐటిఐ మైదానంలో 91 లక్షల రూపాయల వ్యయంతో వాకింగ్ ట్రాక్ తో పాటు సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు జగదీశ్ తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే ఎక్కడా లేని విధంగా పెద్దపల్లిలో 100 పడకల అత్యాధునిక ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించుకుంటున్నామని చెప్పారు. షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ నిరంతరాయంగా కొనసాగుతోందని వివరించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా వార్డు ప్రజలందరికీ మేలు జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ పరిధిలోని 440 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని జగదీశ్ వెల్లడించారు. గృహజ్యోతి కింద 8,094 మందికి ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా 7,375 మందికి గ్యాస్ సబ్సిడీ అందుతోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల రాష్ట్రవ్యాప్తంగా పది వేల కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని, 1,992 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు సూర్య, శంకర్, సద్దాం, ఆర్పీలు వసంత, నిర్మల, అంగన్వాడీ టీచర్ రజిత, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# రీడింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో చిన్నారుల ప్రతిభ

**విజేతలకు బహుమతులు అందించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**14 మండలాల నుండి పోటీపడ్డ 22 మంది విద్యార్థులు**

**పెద్దపల్లి, ఏప్రిల్ 2 :**

జిల్లాస్థాయి రీడింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు అత్యంత వైభవంగా జరిగాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రీడింగ్ కాంపిటీషన్ 2026' విజేతలకు ఆయన బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం ఎఫ్.ఎల్.ఎన్ (పునాది అక్షరాస్యత) లో భాగంగా ఈ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు.

**భాషా పటిమ చాటిన విద్యార్థులు**

మొత్తం 14 మండలాల నుండి 22 మంది విద్యార్థులు ఈ స్థాయికి ఎంపికయ్యారని కలెక్టర్ వివరించారు. తెలుగు, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో ధారాళంగా చదవడం, కథలు చెప్పడం వంటి అంశాల్లో చిన్నారులు తమ ప్రతిభను చాటారని కొనియాడారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. వినూత్నంగా ఆలోచించి ఈ పోటీలు నిర్వహించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. సబ్జెక్టుల వారీగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. తల్లిదండ్రులు పిల్లలను నిరంతరం ప్రోత్సహిస్తేనే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పి.ఎం. షేక్, రిసోర్స్ టీం అధికారి గడ్డం జగదీశ్వర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**వాడవాడలో అంజన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

**మంథని, ఏప్రిల్ 02:**శ్రీ పవనసుత అంజనీపుత్ర హనుమాన్ జయంతి వేడుకలు గురువారం మంథని పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి భక్తుల సందర్శనతో ఆలయాల్లో పండుగ వాతావరణం నెలకొంది. చైత్రమాసం పౌర్ణమి రోజున శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అలాగే శ్రీ ఆంజనేయ స్వామి జననం వైశాఖ మాసం కృష్ణ దశమి కర్కాటక లగ్నం పూర్వాభాద్ర నక్షత్రంలో వైదృతి యోగంలో అంజనా దేవి ఆంజనేయస్వామికి జన్మనిచ్చింది. కాబట్టి వైశాఖ మాసంలో కూడా హనుమాన్ జయంతి జరుపుకోవడం అనాదిగా వస్తుంది. మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట, రావులచెరువు కట్ట, పెంజేరుకట్ట, వాగు గడ్డ, బోయిన పేట గ్రామంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ బలవీర హనుమాన్ దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి పురస్కరించుకొని పెంగేరి కొట్ట హనుమాన్ దేవాలయంలో నెల రోజులపాటు ఘనంగా భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గురువారం చక్రిభజన కార్యక్రమంలో అన్ని వాళ్లకు చెందిన భక్తులు భజనలో పాల్గొన్నట్లు ఆలయ నిర్వాహకులు దహగం లింగన్న, లోకే మనోహర్, టక్కేగారి రాధాకృష్ణ, లోకే శరత్, చిలప్ప గారి శివ లు తెలిపారు. శుక్రవారం అన్ని దేవాలయాలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు.

**అతులిత బలధామ హనుమా హనుమ ద్విజయోత్సవం**

ఉత్తరాది వారికి చైత్ర పూర్ణిమ హనుమజ్జయంతి. దానినే మనవారు హనుమద్విజయోత్సవం అంటారు. ఒరియా ప్రజలు మేష సంక్రాంతినాడు హనుమజ్జయంతి జరిగినట్లు భావిస్తారు. తమిళనాట మార్గశిర అమావాస్య నాడు హనుమజ్జయంతిని నిర్వహిస్తారు. మార్గశిరంలోనే శుద్ధ త్రయోదశి తిథిని కన్నడ ప్రజలు జరుపుకుంటారు. ఆనాడే తెలుగునాట హనుమద్వ్రతం చేసుకునే ఆచారం ఉంది.



జ్యేష్ఠమాసంలో సువర్చలా హనుమంతుల కల్యాణం నిర్వహిస్తారు. హనుమంతుని భక్తులకు ఎన్నడూ అపజయం లేదు. ఓటమి లేదు. లక్ష్యసాధనలో తనకంటూ ఒక నిర్దుష్ట మార్గాన్ని ఆచరణాత్మకంగా ప్రకటించిన కార్యసాధకుడు. అమేయ బలపరాక్రమ సంపన్నుడైనా అంతా రామనామ మహిమ అనే ఒక్కమాటతో అచంచలమైన స్వామిభక్తిని ప్రకటించే దాసానుదాసుడు. ఇన్ని సుగుణాల కలబోత కనుకనే ఆంజనేయుడు అందరి దైవం. చైత్రపౌర్ణమికి భక్తులు హనుమద్దీక్షా స్వీకారం చేస్తారు. హనుమద్దీక్షా పరులకు శారీరక మానసిక రుగ్మతలు, భూత ప్రేత పిశాచ బాధలు తొలగి సుఖ శాంతులు కలుగుతాయి. దీక్షా నియమాలను పాటించగలిగే వారందరూ ఈ దీక్షాస్వీకారానికి అర్హులే. హనుమంతుని కంటే గొప్పదైవం లేదని మహర్షులందరూ నిర్ణయించారంటుంది వానరగీత. కలియుగంలో హనుమను ఒక్కడిని సేవిస్తే సకల దేవతలనూ ఉపాసించినట్లే అని ఈశ్వరుడే స్వయంగా చెప్పాడు. హనుమ జ్జయంతినాడు ఆంజనేయుని పూజిస్తే సకల శుభాలు లభిస్తాయి. అంజనాదేవి, కేసరి దంపతులకు చిరకాలం సంతానం కలగలేదు. భర్త అనుమతి తీసుకుని అంజన వేంకటాద్రికి వెళ్లి శివుని కోసం తపస్సు చేసింది. వాయువు ఆమెకు రోజూ ఒక ఫలం" ఆహారంగా అందించేవాడు. ఆ ఫలం మాత్రమే తింటూ ఆమె వేయి సంవత్సరాలు తపస్సు చేసినట్లుగా పరాశర సంహిత చెబుతోంది. అంజన' తపస్సు చేయడం వల్ల ఏడుకొండలలో ఒక కొండకు అంజనాద్రి అని పేరువచ్చినట్లు బ్రహ్మాండపురాణంలోని తీర్థఖండంలో" ఉంది. పూర్వం ఒక పండుగ రోజున పారతీ పరమేశ్వరులు వేంకటాద్రికి వచ్చారు. అక్కడి వాతావరణానికి పులకించిన పార్వతి భర్తతో "మనమిద్దరం వానర రూపాలలో క్రీడిద్దాం" అని కోరింది. శివుడు సరే అనడంతో పార్వతి గర్భం ధరించింది. శివ పురాణంలోని కుమార ఖండంలో చెప్పినట్లు శివ తేజస్సు పార్వతి గర్భం నుంచి సంతాన రూపంలో బయటకు వస్తే అది దేవతలను, దానవులను కూడా సమానులను పీడిస్తుంది. అందుకే పార్వతి తన గర్భంలో ఉన్న రుద్రవీర్యాన్ని భరించమని అగ్నికిచ్చింది. అగ్నికూడా భరించలేక వాయువుకిచ్చాడు. వాయువు ఆ రుద్రవీర్యాన్ని చాలాకాలం భరించి భద్రపరిచాడు. సంతానం కోసం వేంకటాద్రిపై తపస్సు చేస్తున్న అంజనా దేవి చేతిలో ఫలం రూపంలో ఆ రుద్రవీర్యాన్ని ఉంచాడు. అంజన గర్భం ధరించింది. భర్తకు దూరంగా తపస్సులో ఉన్న తనకు గర్భం ఎలా వచ్చిందా అని ఆమె చింతిస్తూ ఉండగా శివుని వాణి వినవచ్చింది."అంజనా! నీవు ఉత్తమురాలివి. నీకు శీలభంగం కాలేదు. ఈశ్వరానుగ్రహం వల్ల నీ గర్భం నుంచి ఒక మహానుభావుడు పుడతాడు. నీ పేరు మీదుగా ఆంజనేయుడని పేరు పొందుతాడు. నీ భర్తకు కూడా ఈ విషయం చెబుతాను. అతడు నిన్ను ఆదరిస్తాడు." ఆకాశవాణి పలుకులకు అంజనాదేవి సంతోషించింది. ఈ విషయం శివుడి ద్వారా తెలుసుకున్న అంజన భర్త కేసరి కూడా బ్రహ్మానందం పొందాడు. ఆంజనేయుని జననకాలం గురించి పరాశర సంహిత చెప్పిన వివరాలివి. వైశాఖ మాస కృష్ణ దశమి శనివారం, మధ్యాహ్న వేళ కర్కాటక లగ్నం. పూర్వాభాద్ర నక్షత్రంలో వైదృతి యోగంలో అంజనాదేవి ఆంజనేయునికి జన్మనిచ్చింది. ఆయన జననం పొందిన స్థలమే ఏడుకొండలలో ఒకటైన అంజనాద్రిగా ప్రసిద్ధిగాంచింది.

# కరీంనగర్ ను లండన్ లా మారుస్తామని నగర ప్రజలను మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మోసం చేశారు

- పదేళ్లు అధికారంలో ఉండి కరీంనగర్ కి ఇచ్చిన వాగ్దానాలు హామీలను నెరవేర్చలేని బి ఆర్ ఎస్ పార్టీయే కరీంనగర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి..
- గద్దె దించిన...జనం చీకొట్టినా బిఆర్ఎస్ కు బుద్ధి రావడం లేదు...
- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నారు...
- మీడియా సమావేశంలో బిజెపి దళిత మోర్ఛ జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ వ్యాఖ్యలు



**కరీంనగర్, ఏప్రిల్ 02:** కరీంనగర్ ను లండన్ లా మారుస్తామని, మానేరు రివర్ ఫ్రంట్ తో పర్యాటక కేంద్రంగా కరీంనగర్ ను అభివృద్ధి చేస్తామని, నగర రూపురేఖలు మారుస్తామని మాయమాటలు చెప్పి మోసం చేసిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని బిజెపి దళిత మోర్చ జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ ఘాటు వ్యాఖ్యలు చేశారు .బిజెపి కార్పొరేటర్లతో కలిసి కరీంనగర్ లోని మైత్రి కన్వెన్షన్ లో సోమిడి వేణు ప్రసాద్ మీడియా తో మాట్లాడారు. 2014 లో కెసిఆర్ కరీంనగర్ ను లండన్ లా తీర్చిదిద్దుతామన్న వ్యాఖ్యలను, మానేరు రివర్ ఫ్రంట్ పై అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ మాట్లాడిన వీడియోలను మీడియాకు ఈ సందర్భంగా ప్రదర్శించారు. వీడియో ప్రదర్శన అనంతరం సోమిడి వేణు మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉండి కరీంనగర్ కి ఇచ్చిన వాగ్దానాలు హామీలను నెరవేర్చలేని బి ఆర్ ఎస్ పార్టీయే కరీంనగర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలనీ ఆయన డిమాండ్ చేశారు.2014 లో ముఖ్యమంత్రి హోదాలో నాడు కెసిఆర్ కరీంనగర్ ను లండన్ లా చేస్తామన్న వాగ్దానం నీటి మూటలే అయిందన్నారు. మోసాలకు బ్రాండ్ అంబాసిడర్ బిఆర్ఎస్ యే నన్నారు.పదేళ్లు అధికారంలో ఉన్నా బిఆర్ఎస్ కరీంనగర్కు చేసింది ఏమీ లేదన్నారు. పదేళ్లు కరీంనగర్ నగర జనాల చెవిలో పువ్వులు పెట్టారని, . ప్రజలందరినీ మాయమాటలతో మోసం చేసిన ఘనత నాటి బిఆర్ఎస్ కే దక్కుతుందన్నారు. అభివృద్ధి పేరిట డ్రామాలు చేశారని ఆయన విమర్శించారు.240 కోట్లు పెట్టిన తీగల వంతెన బ్రిడ్జ్ ఎవరికోసం కట్టారనీ ఆయన ప్రశ్నించారు. మాజీ మంత్రి కొనుక్కున్న భూమి దగ్గరికి వెళ్లడానికి ఏకంగా వందల కోట్లతో కేబుల్ బ్రిడ్జి ను ఏర్పాటు చేసుకున్నది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పేరిట గారడి చేసి, పర్యాటక కేంద్రంగా మానేరు వాగును తీర్చిదిద్దుతామని మోసం చేశారు. రివర్ ఫ్రంట్ లో భాగంగా నాసిరకం చెక్ చెక్ డ్యాములు కడితే వరద ప్రవాహానికి కొట్టుకపోయాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కరీంనగర్ ప్రజలు చైతన్యవంతులని బిఆర్ఎస్ మోసాలకు తగిన గుణపాఠం చెప్పారని , ఆ పార్టీనీ బొంద పెట్టారని, గద్దె దించారని ఘాటుగా విమర్శించారు. ప్రస్తుతం ఆ పార్టీని జనం చి కొడుతున్నా నేతల వైఖరిలో మార్పు రావడంలేదని ఆయన మండిపడ్డారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కట్టబడి ఉన్నారన్నారు. లోగడ స్మార్ట్ సిటీ కోసం వందల కోట్ల నిధులు తీసుకువచ్చి కరీంనగర్ రూపురేఖలు మార్చిన ఘనత బండి సంజయ్ కుమార్ కి దక్కుతుందన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని ప్రజలంతా బలంగా విశ్వసించడంతోనే బల్దియా పై కాషాయ జెండా ఎగిరిందన్నారు. ప్రజల విశ్వాసాన్ని నమ్మకాన్ని వమ్ము చేయకుండా నగర పాలక సంస్థను అభివృద్ధి చేసే బాధ్యత తమపై ఉందని, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సహాయ సహకారాలతో బల్దియాను నెంబర్ వన్ స్థానంలో ఉంచడానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్ బీజేపీ పై, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పైఅనవసర వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని , లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో లో బీజేపీ కార్పొరేటర్స్ ఒంటెల సత్యనారాయణ రెడ్డి, బండ రమణ రెడ్డి, మాట్లాడుతూ గాజే శివరాం, మాసం గణేష్, కర్రే అనిల్ , విష్ణు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళి..





**కరీంనగర్, ఏప్రిల్ 02:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం అధికారికంగా నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ సమాజానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన ధైర్యసాహసాలు నాయకత్వ లక్షణాలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అధికారులు, గౌడ సంఘం నాయకులు, పలువురు సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓకే మహేశ్వర్, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, కలెక్టరేట్ ఏవో సుధాకర్, పలువురు అధికారులు గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న TPCC రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు



**కరీంనగర్, ఏప్రిల్ 02:** కరీంనగర్ జిల్లా కేంద్రంలో జగిత్యాల్ రోడ్ లోని వసుధ కన్వెన్షన్ హాల్‌లో శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (SUDA) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్టీసీ స్వీపింగ్ కార్మికులను తొలగించడం చాలా అన్యాయం

**రోడ్డున పడ్డ దళిత మహిళ కార్మిక కుటుంబాలు**



**మంథని, ఏప్రిల్ 02:** ఆర్టీసీ యాజమాన్యం తొలగించిన స్విపింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి పిఏ ఆకుల చంద్రశేఖర్ కు స్వీపింగ్ కార్మికులతో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ మంథని పట్టణంలోని ముత్యాలమ్మ వాడకు చెందిన నిరుపేద దళిత మహిళలు గత 20 సంవత్సరాలుగా ఆర్టీసీ డిపో మరియు బస్టాండ్ ప్రాంగణంలో స్లీపింగ్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారు ఉద్యోగాల కుదింపు పేరుతో ఆర్టీసీ యాజమాన్యం కార్మికులను తొలగించడం చాలా అన్యాయమని అన్నారు. అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ పనిచేస్తున్న కార్మికులను తొలగించడం సరికాదని అన్నారు. దీంతో కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయని దిక్కు దోచని స్థితిలో నిరుపేద దళిత కార్మిక కుటుంబాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి వెంటనే స్పందించి నిరుపేద దళిత కుటుంబాలకు చెందిన మహిళ కార్మికులను విధుల్లోకి తీసుకొని యధావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏల్పుల సురేష్ కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య డివైఎఫ్ఐ నాయకులు గొర్రెంకల సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాబు, రవి, స్వీపింగ్ కార్మికులు రాజమణి, రాజేశ్వరి, వెంకటమ్మ, శంకరమ్మ, రాజేశ్వరి, మమత, స్వరూప పాల్గొన్నారు.

## పెళ్లి వేడుకకు హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి దంపతులు



**కరీంనగర్, ఏప్రిల్ 02:** శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కూతురు వివాహానికి మానకొండూర్ శాసనసభ్యులు, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా.కవ్వంపల్లి సత్యనారాయణ సతీసమేతంగా హాజరయ్యారు. కరీంనగర్ – జగిత్యాల మార్గంలో గల వసుధ కన్వెన్షన్ లో గురువారం జరిగిన ఈ పెళ్లి వేడుకకు సతీమణి, అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ కవ్వంపల్లి అనురాధతో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, తిమ్మాపూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్ తదితరులు ఉన్నారు

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ - గౌష్ ఆలం. ఐ.పి.యస్**



**కరీంనగర్, ఏప్రిల్ 02:** కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు. ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు.జన సంచారం మరియు అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 30 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ తెలిపారు.

# నా పేరు చెప్పి కబ్జాలు, అక్రమ దందాలు చేస్తే ఫిర్యాదు చేయండి

- పైరవీకారులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- అనుమానమొస్తే ఎంపీ కార్యాలయ సిబ్బందికి సమాచారమివ్వండి
- కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచన



**కరీంనగర్, ఏప్రిల్ 02:** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తన పేరు చెప్పి ఎవరైనా కబ్జాలు, అక్రమ దందాలకు పాల్పడితే తీవ్ర పరిణామాలుంటాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. ఎవరైనా తన పేరు చెప్పుకుని అక్రమ దందాలు చేస్తూ పంచాయతీలు, సెటిల్ మెంట్ల పేరుతో ఇబ్బంది పెడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు. ఈ మేరకు బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు సైతం అట్లాంటి పైరవీకారులపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ పార్టీకి మంచి పేరు తెచ్చేలా పని చేసేవారిని ప్రోత్సహిస్తానని, అదే సమయంలో ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇకపై తన పేరు చెబుతూ ఇబ్బంది పెడితే... వెంటనే తన ఎంపీ కార్యాలయ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలను కోరారు.

## లక్షెట్టిపేటలో చైన్ స్నాచింగ్: పూలు కోస్తున్న మహిళ మెడలోంచి బంగారు పుస్తెల తాడు అపహరణ

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 02:** పట్టణంలో చైన్ స్నాచర్లు మరోసారి రెచ్చిపోయారు. ఉదయం వేళ ఇంటి వద్ద పూలు కోస్తున్న ఓ మహిళ మెడలోంచి దుండగులు బంగారు పుస్తెల తాడును అపహరించిన ఘటన గురువారం స్థానికంగా కలకలం రేపింది. పట్టణంలోని బీట్ బజార్ వాసవి మాత ఆలయ సమీపంలో నివాసం ఉంటున్న రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొండ లచ్చన్న సతీమణి ఉదయం పూట ఇంటి బయట పూలు తెంపుతున్నారు. అదే సమయంలో మోటార్ సైకిల్ పై వచ్చిన గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ఆమెను గమనించారు. క్షణాల వ్యవధిలో ఆమె సమీపంలోకి వచ్చి, మెడలోని బంగారు పుస్తెల తాడును లాక్కొని ద్విచక్రవాహనంపై పరారయ్యారు. ఊహించని ఈ పరిణామంతో బాధితురాలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. బాధితుల సమాచారం మేరకు లక్షెట్టిపేట పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని పరిశీలించి, బాధితురాలి నుండి దుండగుల ఆనవాళ్లకు సంబంధించిన ప్రాథమిక వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితులను పట్టుకునేందుకు పరిసర ప్రాంతాల్లోని, అలాగే ప్రధాన రహదారుల వద్ద ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను పోలీసులు జల్లెడ పడుతున్నారు. చోరీకి గురైన బంగారం ఎంత బరువు ఉంటుంది, నిందితులు ఎటువైపు పారిపోయారు అనే దానిపై పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు. ఉదయం పూటే, జన సంచారం ఉండే ప్రాంతంలో ఈ చైన్ స్నాచింగ్ జరగడంతో స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు నిఘా పెంచి పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## మంథని లో ప్రజా పాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం



**మంథని, ఏప్రిల్ 02:** ప్రజా పాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా గురువారం మంథని మున్సిపాలిటీ పరిధిలో వార్డుల వారిగా వార్డు సభ కార్యక్రమమును నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర గేయాన్ని అలపించి, తొలుత ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, మహలక్ష్మి, చేయూత, పథకాల గురించి వివరించారు. కొత్త పథకాలు, వార్డు సమస్యలను వార్డు ప్రజలతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమములో మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ N.మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మాచిడి రాజు గౌడ్, మద్దికట్ల స్రవంతి, పోతరబోయిన శ్రీలత, జంబోజు శ్రీమతి, మారుపాక నిహారిక, వేముల లక్ష్మి, యేల్లంకి వంశీధర్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్.పి లు, వైద్య సిబ్బంది, అంగన్ వాడి టీచర్స్, ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## 1962 పశువైద్య అంబులెన్స్‌ల ఆకస్మిక తనిఖీ



**మానకొండూర్/ శంకరపట్నం :** మండల కేంద్రంలోని 1962 పశువైద్య అంబులెన్స్‌ను ఆ ప్రాజెక్ట్ స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బగీస్ మిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్‌లోని ఔషధాలు, రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరును అభినందించారు. కరీంనగర్ జిల్లాలోని మానకొండూర్, హుజురాబాద్, కరీంనగర్ అంబులెన్స్‌లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు గాలికుంటు వంటి వ్యాధులు సోకినప్పుడు రైతులు వెంటనే 1962 నంబర్‌కు ఫోన్ చేసి ఉచిత వైద్య సేవలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్లు భూమా నాగేందర్, సయ్యద్ ఇమ్రాన్, డాక్టర్ సాహితీ, సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రజల చేరువకే ప్రభుత్వ పథకాలు

- గ్రామసభల ద్వారా అవగాహన పెంపు
- బీఆర్ఎస్ పాలనలో ప్రచారం జాస్తి- అభివృద్ధి నాస్తి
- చేసిందే చెప్పడం కాంగ్రెస్ సర్కార్ నైజం
- నల్లగొండ సభలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్, ఏప్రిల్ 02:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత వేరువ చేసేందుకే ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక గ్రామసభలు నిర్వహిస్తున్నామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. గురువారం తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన గ్రామ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పరిపూర్ణ అవగాహన కల్పించాలన్నదే గ్రామసభల ప్రధానోద్దేశమని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో చేపట్టని అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పాలనలో అమలు చేస్తున్నామన్నారు. ఈ గ్రామ సభల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులను గురించి వాస్తవాలను మాత్రమే ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్లకు బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు కొత్త రేషన్ జారీ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు, వాటి ద్వారా చేకూరుతున్న లబ్ధి గురించి ఆయన ప్రజలకు వివరించారు. అలాగే త్వరలో కొత్తగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియెట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, అల్పాహారం వంటి తదితర పథకాల ద్వారా మరింత మేలు చేకూరుతుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధిని కాంక్షిస్తూ పథకాలను అమలు చేస్తున్నదని, ఆయా పథకాల్లో మహిళలకు పెద్దపీట వేసిందన్నారు.అంతే కాకుండా ఇప్పటి వరకు మూడు పర్యాయాలు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలిచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందన్నారు. మహిళల పేరిట ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ వారి సొంతింటి కలలను సాకారం చేస్తున్నామన్నారు. నివేశన స్థలాలు లేని వారికి ప్రభుత్వపరంగా స్థలాలు ఇస్తూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులును చేయాలన్న రేవంత్ రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని ఆయన గుర్తు చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో మహిళల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. గత బీఆర్ఎస్ పాలకులు ఊకదంపుడు ఉపన్యాసాలు, అదరగొట్టే మాటలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారని, వాటిని ఆచరణలో పెట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు. వడ్డీ లేని రుణాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట మహిళలను గత ప్రభుత్వం దగా చేసిందని డాక్టర్ కవ్వంపల్లి కన్నెర్ర చేశారు. రైతు బంధు,రైతు భీమా పేరిట కేసీఆర్ ఓట్లు దండుకునేందుకే ప్రయత్నించారే తప్ప చిత్త శుద్ధితో దాన్ని అమలు చేయలేకపోయారన్నారు. రైతుల కన్నీళ్లు తుడవడం, వారి కళ్లల్లో ఆనందాన్ని చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం,విద్య,వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ప్రజలకు ఎన్నో విధాలుగా మేలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు తోడ్పడతాయన్నారు. సమస్యల పరిష్కారానికి ఇవి వేదికవుతాయన్నారు. గ్రామసభల్లో అన్ని ప్రభుత్వశాఖలు ప్రగతి వివరాలు వెల్లడించడం ద్వారా ప్రజలకు పథకాలపై అవగాహన పెరుగుతుందన్నారు. ఫలితంగా ప్రభుత్వ పథకాల ద్వారా మరింత లబ్ధిపొందేందుకు వీలు కలుగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని, అభివృద్ధికి అందరూ పాటుపడాలని ఆమె కోరారు. అంతకు ముందు నల్లగొండ గ్రామానికి సంబంధించి వివిధ శాఖల ద్వారా చేపట్టి అభివృద్ధి పనుల గురించి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, నల్లగొండ గ్రామ సర్పంచ్ జింక మారుతి, మండల తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్, జిల్లా వైద్యఆరోగ్య శాఖ ఉప అధికారి డాక్టర్ రాజగోపాల్, ట్రాన్స్ కో కార్యనిర్వాహక ఇంజినీర్ ఎండీ ఖాసిం, ఐకేపీ ఏపీఎం వాణిశ్రీ, ఐసీడీఎస్ అధికారులు శ్రీలత, ఫర్వీన్, ఎంపీవో శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, గృహనిర్మాణ సంస్థ ఏఈ సాయిశ్రీజ, ఉప సర్పంచ్ రేణుక, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, శ్రీగిరి రంగారావు,బుధారపు శ్రీనివాస్,గోగూరి నర్సింహారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి,రాము, రమేశ్, మార్క నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- రైతులకు మేలు జరిగే విధంగా ప్రజాప్రతినిధులు కృషి చేయాలి..
- ఇబ్రహీంపట్నంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి అడ్లూరి..



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 02 :** మొక్కజొన్న రైతులకు మద్దతు ధర కల్పించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న మొక్కజొన్న కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. గురువారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ లో మార్క్ ఫెడ్ ద్వారా ఏర్పాటుచేసిన మొక్కల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కజొన్న సాగు చేశారని అన్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్ లో క్వింటాల్ మొక్కజొన్న రూపాయలు 1700 నుండి 1800 వరకు ధర పలుకుతుందని అన్నారు. కష్టపడి పండించిన మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి జగిత్యాల జిల్లాలో 15 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరినట్లు మంత్రి తెలిపారు. మొదటిగా ఇబ్రహీంపట్నంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించామని రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర లభిస్తుందని జగిత్యాల జిల్లా రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లాలోని వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు రైతులకు మేలు జరిగే విధంగా పని చేయాలని మంత్రి సూచించారు. రవి సీజన్లో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. అధికారులు మిల్లర్లను సమన్వయం చేసుకొని ధాన్యం కొనుగోలు చేయాలని మంచి సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాది నుంచి ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తుమని మంత్రి తెలిపారు. ధాన్యం విక్రయించిన ఐదు రోజుల్లో డబ్బులు ఏవిధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డ్ లో రైతులకు ఇబ్బందులు లేకుండా సీసీ ప్లాట్ ఫాం ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి వెంట కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ జువ్వాడి నర్సింగ రావు తదితరులు ఉన్నారు.







# ఐపీఎల్ 2026లో అరుదైన సంఘటనలు

**అభిమానులను ఆశ్చర్యపరుస్తోన్న ఫలితాలు!**

**ఐపీఎల్ 2026 ఆరంభం నుంచే ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు**

**అభిమానులకు అసలైన మజాను అందిస్తున్న ఐపీఎల్**

**ఢిల్లీ:** ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభం నుంచే ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు క్రికెట్ అభిమానులకు అసలైన మజాను అందిస్తున్నాయి. బ్యాటర్ల ధనాధన్ ఇన్నింగ్స్, బౌలర్ల మ్యాజిక్ బౌలింగ్, సూపర్ క్యాచ్‌లతో ఫీల్డర్ల విన్యాసాలు అభిమానులను కట్టిపడేశాయి. అయితే తొలి నాలుగు మ్యాచ్‌లలో చోటుచేసుకున్న కొన్ని ఆసక్తికరమైన సంఘటనలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఈ నాలుగు మ్యాచ్‌లలో ఒకే తరహా ఫలితాలు రావడంపై అభిమానుకు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఐపీఎల్ 2026లోని మొదటి నాలుగు మ్యాచ్‌ల్లో ఓ ట్రెండ్ స్పష్టంగా కనిపించింది. అన్ని మ్యాచ్‌ల్లో హోమ్ జట్లు విజయం సాధించాయి. అదే సమయంలో చేజింగ్ చేసిన జట్లే గెలిచాయి. అంతేకాదు ప్రతి మ్యాచ్‌లో టాస్ గెలిచిన కెప్టెన్ ఫీల్డింగ్ ఎంచుకుని.. విజయం సాధించాడు. ఈ మూడు అంశాలు నాలుగు మ్యాచ్‌ల్లో ఒకేలా పునరావృతం కావడం విశేషం. ఈ మ్యాచ్‌ల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ జట్లు విజేతలుగా నిలిచాయి. ఓడిన జట్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్, కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ ఉన్నాయి. ఈ తరహా అరుదైన ఫలితాలు క్రికెట్‌లో చాలా అరుదుగా కనిపిస్తాయి. సాధారణంగా ప్రతి మ్యాచ్‌లో పరిస్థితులు, పిచ్, జట్టు ప్రదర్శన మారుతూ ఉంటాయి. కానీ ఈసారి మాత్రం నాలుగు మ్యాచ్‌ల్లో ఒకే విధమైన ఫలితాలు రావడం అభిమానులను ఆశ్చర్యపరుస్తోంది. ఐపీఎల్ 2026 ప్రారంభమే ఇలా ఆసక్తికరంగా సాగుతుండటం ఈ సీజన్‌పై మరింత ఉత్కంఠను పెంచుతోంది. ఇక ముందు మ్యాచ్‌ల్లో కూడా ఇలాంటి ట్రెండ్స్ కొనసాగుతాయా లేదా అనే ఆసక్తి అందరిలో నెలకొంది.

# ఈడెన్ లో 'సన్ రైజర్స్' సంచలనం

**కేకేఆర్ పై 65 పరుగుల భారీ తేడాతో ఎస్ఆర్ హెచ్ ఘన విజయం**

**క్లాసెన్, అభిషేక్, హెడ్ విధ్వంసకర బ్యాటింగ్.. 226 పరుగుల స్కోరు**

**ఉనద్కత్, మలింగ దెబ్బకు 161 పరుగులకే కుప్పకూలిన కోల్ కతా**

**కోల్‌కతా, ఏప్రిల్ 2:** ఐపీఎల్ తాజా సీజన్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ ఆర్ హెచ్) అదరగొట్టింది. గురువారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్ కతా నైట్ రైడర్స్ (కే కే ఆర్) తో జరిగిన మ్యాచ్ లో ఆల్ రౌండ్ షోతో సత్తా చాటింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి 65 పరుగుల భారీ తేడాతో కే కే ఆర్ ను సొంత గడ్డపైనే చిత్తు చేసింది. టాస్ గెలిచిన కే కే ఆర్ కెప్టెన్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్ కు దిగిన ఎస్ ఆర్ హెచ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 226 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన కోల్ కతా 16 ఓవర్లలో 161 పరుగులకే ఆలౌట్ అయింది.

### దంచికొట్టిన టాప్ ఆర్డర్..

తొలుత బ్యాటింగ్ చేపట్టిన సన్ రైజర్స్ బ్యాటర్లు ఆరంభం నుంచే ఎడాపెడా బౌండరీలతో చెలరేగారు. ఓపెనర్ ట్రావిస్ హెడ్ కేవలం 21 బంతుల్లోనే 46 పరుగులు చేసి ఇన్నింగ్స్ కు అద్భుతమైన ఊపు తీసుకొచ్చాడు. యువ సంచలనం అభిషేక్ శర్మ సైతం అదే పంథాలో విధ్వంసం సృష్టించాడు. కేవలం 21 బంతుల్లో 48 పరుగులు సాధించి స్కోరు బోర్డును రాకెట్ వేగంతో పరుగులు పెట్టించాడు. మిడిలార్డర్ లో వికెట్ కీపర్ హెన్రిచ్ క్లాసెన్ బాధ్యతాయుతంగా ఆడుతూనే భారీ షాట్లతో అలరించాడు. 35 బంతుల్లో 52 పరుగులతో అర్ధ శతకం పూర్తి చేసుకుని ఎస్ ఆర్ హెచ్ భారీ స్కోరుకు బాటలు వేశాడు. కే కే ఆర్ బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబానీ 41 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టి సన్ రైజర్స్ జోరుకు కాస్త కళ్లెం వేసే ప్రయత్నం చేశాడు. వైభవ్ అరోరా 2 వికెట్లు, అనుకూల్ రాయ్ ఒక వికెట్ దక్కించుకున్నారు.

### తేలిపోయిన కేకేఆర్ బ్యాటర్లు..

227 పరుగుల కష్టమైన లక్ష్య ఛేదనకు బరిలోకి దిగిన కోల్ కతా నైట్ రైడర్స్ కు ఆదిలోనే కష్టాలు మొదలయ్యాయి. సన్ రైజర్స్ బౌలర్ల కట్టుదిట్టమైన బంతులకు కే కే ఆర్ బ్యాటర్లు పెవిలియన్ కు క్యూ కట్టారు. అంగ్ క్రిష్ రఘువంశీ 29 బంతుల్లో 52 పరుగులతో ఒంటరి పోరాటం చేశాడు. చివర్లో రింకూ సింగ్ (25 బంతుల్లో 35 పరుగులు), ఓపెనర్ ఫిన్ అలెన్ (7 బంతుల్లో 28 పరుగులు) మెరుపులు మెరిపించినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. రన్ రేట్ భారీగా పెరిగిపోవడంతో ఒత్తిడికి లోనైన కే కే ఆర్ 16 ఓవర్లలోనే 161 పరుగులకు కుప్పకూలింది. ఎస్ ఆర్ హెచ్ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేశారు. పేసర్ జయదేవ్ ఉనద్కత్ అద్భుతంగా బౌలింగ్ చేసి కేవలం 21 పరుగులకే 3 వికెట్లు తీసి కోల్ కతా పతనాన్ని శాసించాడు. ఈషాన్ మలింగ 2, నితీశ్ కుమార్ రెడ్డి 2 వికెట్లు పడగొట్టి జట్టు ఘన విజయంలో కీలక పాత్ర పోషించారు. పక్కా ప్రణాళికతో బరిలోకి దిగిన సన్ రైజర్స్ ఏ దశలోనూ కోల్ కతాకు కోలుకునే అవకాశం ఇవ్వలేదు.










# ఐపీఎల్‌లో ఆడేందుకు కోర్టును ఆశ్రయించిన శ్రీలంక బౌలర్

**న్యూఢిల్లీ:** శ్రీలంక క్రికెటర్ నువాన్ తుషార కోర్టును ఆశ్రయించారు. ఐపీఎల్‌లో ఆడేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. కొలంబో జిల్లా కోర్టులో అతను కేసు దాఖలు చేశాడు. ఐపీఎల్‌లో ఆడే హక్కును కల్పించాలని లంక కోర్టును అతను కోరాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆడేందుకు లంక క్రికెట్ బోర్డు నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ తెచ్చుకోవాల్సి ఉంటుంది. అయితే ఫిట్‌నెస్ సరిగా లేని కారణంగా తుషారకు నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇచ్చేందుకు బోర్డు తిరస్కరించింది. దీంతో ఐపీఎల్‌లో ఆడేందుకు అతనికి క్లియరెన్స్ దక్కలేదు. వాస్తవానికి 31 ఏళ్ల క్రికెటర్ రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు జట్టుతో కాంట్రాక్టు కుదుర్చుకున్నాడు. కానీ లంక బోర్డు అనుమతి ఇవ్వకపోవడంతో ఇప్పుడు అతను కోర్టును ఆశ్రయించాడు. ఏప్రిల్ 9వ తేదీన ఈ కేసుపై విచారణ జరగనున్నది.




# లుంగి ఎంగిడి అద్భుత బంతి..

**నికోలస్ పూరన్ మైండ్ బ్లాక్ అయిందిగా!**

**10 జట్లు ఒక్కో మ్యాచ్ ఆడేశాయి**

**ఎన్నో అద్భుత క్షణాలను ఆస్వాదించాం**

**ప్రత్యేకంగా నిలిచిన లుంగి ఎంగిడి బంతి**

**నికోలస్ పూరన్ మైండ్ బ్లాక్ అయిందిగా**

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో ప్రారంభమై ఐదు రోజులు కాగా.. అన్ని జట్లు ఒక్కో మ్యాచ్‌ను ఆడేశాయి. ఇప్పటివరకు జరిగిన మ్యాచ్‌ల్లో ఎన్నో అద్భుత క్షణాలను మనం ఆస్వాదించాం. అద్భుత బ్యాటింగ్, సూపర్ క్యాచ్, బెస్ట్ బౌలింగ్ గణాంకాలు నమోదు కాగా.. బుధవారం జరిగిన మ్యాచ్‌లో నమోదైన ఒక బంతి మాత్రం ప్రత్యేకంగా నిలిచింది. దక్షిణాఫ్రికా పేసర్ లుంగి ఎంగిడి వేసిన ఆ అద్భుత డెలివరీ ఇప్పటి వరకు ఈ సీజన్‌లో 'బెస్ట్ బాల్'గా నిలిచింది. మొట్టమొదటిసారి ఐపీఎల్‌లో ఢిల్లీ తరఫున ఆడుతున్న లుంగి ఎంగిడి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. లక్నో సూపర్ జెయింట్స్ స్టార్ బ్యాటర్ నికోలస్ పూరన్‌ను ఔట్ చేసిన తీరు అభిమానులను ఆకట్టుకుంది. బంతిని ముందుకు వచ్చి ఆడాలని ప్రయత్నించిన పూరన్.. ఎంగిడి వేసిన యార్కర్‌కు బలైపోయాడు. యార్కర్ లెంత్‌లో కచ్చితంగా పడిన ఆ బంతి పూరన్ ఏమీ చేయలేకపోయాడు. సరైన టైమింగ్‌తో డిఫెన్స్ ఆడకపోతే.. ఎలాంటి బ్యాటర్ అయినా ఔట్ అవ్వాల్సిందే అన్నట్లుగా ఆ డెలివరీ నిలిచింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. 'లుంగి ఎంగిడి అద్భుత బంతి', 'నికోలస్ పూరన్ మైండ్ బ్లాక్ అయిందిగా' అంటూ కామెంట్స్ చేస్తున్నారు.



### గొప్ప సినిమాలో భాగమైనందుకు
## గర్వంగా ఉంది : కాజల్



పెళ్లి తర్వాత సినిమాలకు కాస్త విరామం ఇచ్చిన టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్, ఇప్పుడు ఒక భారీ ప్రాజెక్టుతో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఇటీవల 'భగవంత్ కేసరి', 'కన్నప్ప' వంటి చిత్రాల్లో మెరిసిన ఈ ముద్దుగుమ్మ, ఇప్పుడు భారతీయ చలనచిత్ర పరిశ్రమలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'రామాయణ' చిత్రంలో భాగమైనట్లు అధికారికంగా ప్రకటించింది. బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ నితీష్ తివారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పౌరాణిక గాథలో కాజల్ కీలక పాత్ర పోషిస్తోంది.

గత కొద్దికాలంగా ఈ సినిమాలో కాజల్ రావణాసురుడి భార్య మండోదరి పాత్రలో కనిపించనుందని వార్తలు రాగా, తాజాగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా ఆ వార్తలను నిజం చేసింది. రామాయణ గ్లింప్స్‌ను షేర్ చేస్తూ.. "ప్రతి తరం శ్రీరాముడి పేరుతోనే పెరిగారు. ఇప్పుడు యావత్ ప్రపంచం మొత్తం మర్యాద పురుషోత్తముడైన ఆ రాముడిని దర్శించుకోబోతోంది. ఇలాంటి ఒక గొప్ప దృశ్యకావ్యంలో నేను కూడా భాగమైనందుకు చాలా గర్వపడుతున్నాను" అని ఎమోషనల్ నోట్ రాసుకొచ్చింది. అయితే, కాజల్‌ను సీత పాత్రలో చూడాలనుకున్న అభిమానులు, ఆమె మండోదరిగా నటిస్తుండటంతో కొంత నిరాశ వ్యక్తం చేసినా, ఆమె నటనపై మాత్రం భారీ అంచనాలు పెట్టుకున్నారు. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రంలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణాసురుడిగా యష్, హనుమంతుడిగా సన్నీ డియోల్ వంటి దిగ్గజ నటులు నటిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. మొదటి భాగం ఈ ఏడాది దీపావళి కానుకగా థియేటర్లలో సందడి చేయనుండగా, రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. చందమామ కాజల్ ఈ క్రేజీ ప్రాజెక్టులోకి ఎంట్రీ ఇవ్వడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

## నేటి నుంచి టాలీవుడ్‌లో పర్సంటేజీ విధానం ప్రారంభం



టాలీవుడ్ ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్ల మధ్య చాలాకాలంగా కొనసాగుతున్న 'రెంటల్' వివాదానికి తెరపడింది. తెలంగాణలోని థియేటర్ యాజమాన్యాలు ఇకపై రెంటల్ విధానాన్ని రద్దు చేసి, వసూళ్లలో వాటా పంచుకునే 'పర్సంటేజీ సిస్టమ్' అమలు చేయాలని నిర్ణయించాయి. ఈ కొత్త విధానానికి రాష్ట్రంలోని 23 ప్రధాన థియేటర్లు ఇప్పటికే అంగీకారం తెలిపాయి. ఏప్రిల్ 3 నుంచి ఈ విధానం అధికారికంగా అమల్లోకి రానుంది. దీంతో డిస్ట్రిబ్యూటర్లపై ఉన్న ఆర్థిక భారం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. మఇప్పటి వరకు సినిమా ఫలితంతో సంబంధం లేకుండా థియేటర్లకు స్థిర అద్దె చెల్లించాల్సి వచ్చేది. సినిమా ఫ్లాప్ అయితే డిస్ట్రిబ్యూటర్లు భారీ నష్టాలను ఎదుర్కొనేవారు. కానీ కొత్త విధానంలో వసూళ్ల ఆధారంగా ఆదాయం పంచుకుంటారు. సినిమా హిట్ అయితే లాభాలు ఇద్దరికీ దక్కుతాయి, లేకపోతే నష్టాన్ని కూడా భాగస్వామ్యం చేసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా చిన్న, మధ్యస్థాయి సినిమాలకు ఈ మార్పు కొంత ఉపశమనం కలిగించనుంది.



### ఆ చూపు.. ఆ వయ్యారం..
## ఎల్లో డ్రెస్సులో పాయల్ అండ్ క్యూట్ షో

పాయల్ రాజ్ పుత్ తాజాగా షేర్ చేసిన ఎల్లో అవుట్‌ఫిట్ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. క్యూట్ స్మైల్‌తో మెరిసిపోతూనే, తన నడుము సొగసును వయ్యారంగా ప్రదర్శిస్తూ ఆమె ఇచ్చిన ఫోజులు అభిమానులను ఫిదా చేస్తున్నాయి. ఈ ట్రెండీ అండ్ గ్లామరస్ లుక్‌తో ప్రగ్యా సోషల్ మీడియాలో సెగలు రేపుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

## సెన్సార్ పూర్తి చేసుకున్న డెకాయిట్

వరుస విజయాలతో మంచి జోష్‌లో కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తున్న హీరో అడవి శేష్ తాజాగా 'డెకాయిట్' చిత్రంలో హీరోగా నటించారు. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించగా, ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. సినిమా విడుదల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో, చిత్రబృందం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసింది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి U/A సర్టిఫికెట్ జారీ చేసినట్లు మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. ఇప్పటివరకు విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మించిన ఈ చిత్రానికి షానీల్ డియో దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు.






## శింబుతో మీనాక్షి రోమాన్స్

కోలీవుడ్ స్టార్ హీరో శింబు ప్రస్తుతం 'అరసన్' షూటింగ్‌లో నిమగ్నమై ఉన్నారు. ఈ మధ్యలోనే ఆయన కొత్త ప్రాజెక్ట్ STR 51పై ఆసక్తికరమైన వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాను యువ దర్శకుడు అశ్వత్ వైరముత్తు తెరకెక్కించనున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో శింబుకు జోడీగా ముగ్గురు హీరోయిన్లను తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నట్లు టాక్. ఇప్పటికే మీనాక్షి చౌదరి పేరు ఫైనల్ అయ్యిందని ప్రచారం జరుగుతుండగా, రుక్మిణి వసంత్, మృణాల్ ఠాకూర్‌లతో కూడా చర్చలు కొనసాగుతున్నాయట. ఇక అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించే అవకాశముందన్న వార్త సినిమాపై మరింత హైప్ తీసుకొస్తోంది. అయితే హీరోయిన్‌ల ఎంపికపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది.



## లైట్ పింక్ గౌన్‌లో వేదిక గ్లామర్ షో..

తన నటనతో పాటు అందంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న నటి వేదిక తమిళ సినిమాల ద్వారా కెరీర్‌ను ప్రారంభించి మంచి గుర్తింపు పొందింది. పలు చిత్రాల్లో నటించిన ఈ బ్యూటీ ఇటీవలి కాలంలో వెబ్ సిరీస్‌లలో కూడా తన సత్తా చాటుతోంది. ఇటీవల 'యక్షిణి' వెబ్ సిరీస్‌లో కనిపించి ప్రేక్షకులను మెప్పించింది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉండే వేదిక, తరచూ తన ఫోటోషూట్‌లతో ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ ఫోటోలలో లైట్ పింక్ కలర్ స్టోన్ ఎంబ్రాయిడరీ లాంగ్ గౌన్‌లో వేదిక స్టైలిష్‌గా మెరిసింది. స్లీవ్‌లెస్ డిజైన్, చిన్ని డీటెయిల్స్‌తో ఆమె లుక్ మరింత గ్లామర్‌ను హైలైట్ చేస్తూ అభిమానులను ఆకర్షిస్తోంది.



## రూమర్స్‌కు చెక్ పెట్టిన రామ్ చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమా విడుదలపై గత కొన్ని రోజులుగా వస్తున్న వాయిదా వార్తలకు స్వయంగా ఆయన క్లారిటీ ఇచ్చారు. మొదట ఏప్రిల్ 30న రిలీజ్ ప్లాన్ చేసిన ఈ సినిమా షూటింగ్ ఆలస్యం కారణంగా జూన్‌కు మారిందన్న ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగింది. అయితే ఈ రూమర్స్‌పై స్పందించిన రామ్ చరణ్, సినిమా వాయిదా పడడం లేదని స్పష్టంగా తెలిపారు. 'రాకాస' మూవీ టీమ్‌తో జరిగిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని చెప్పి, తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని అభిమానులకు సూచించారు. ఇకపోతే, షూటింగ్ ఇంకా పూర్తి కాలేదనే టాక్ నేపథ్యంలో సినిమా సమయానికి సిద్ధమవుతుందా అన్న సందేహాలు మాత్రం కొనసాగుతున్నాయి. అయినప్పటికీ చరణ్ ఇచ్చిన క్లారిటీతో మెగా అభిమానుల్లో ఉత్సాహం పెరిగింది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తున్నారు. జగపతి బాబు, దివ్యేందు శర్మ, శివరాజ్ కుమార్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు

PRINTED, PUBLISHED AND OWNED BY **MOHAMMED IMRAN,** PRINTED AT RIMSHA PRINTERS & WEB OFFSET PRINTING PRESS, Alugunur (V), Timmapur(M),DIST. KARIMNAGAR. TELANGANA.
PUBLISHED FROM H.NO. 10-2-324/B, VIDHYANAGAR, KARIMNAGAR - 505001. **EDITOR : MOHAMMED IMRAN**, RNI. NO. **TELTEL/2006/16536**